Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి: 4 సంచిక: 115
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 18, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## మంత్రి కెటిఆర్ సారథ్యంలో మారిన సిరిసిల్ల రూపురేఖలు



3లో..

## నెత్తురు బారిన ఈ నేలలో పుష్కలంగా

# సాగునీళ్లు



- నేడు ప్రాజెక్టులతో గోదావరి జలాలు మన బీళ్లకు మళ్లుతున్నాయి
- కన్నీళ్లు కారిన ఈ నేలలో పుష్కలంగా సాగు, తాగునీరు
- సిరిసిల్ల నియోజకవర్గంలో కలలో కూడా ఊహించని సంక్షేమం
- రాష్ట్ర వ్యాప్తంగా కూడా అభివృద్ధి జరుగుతోంది
- మన కండ్ల ముందు అభివృద్ధి కనబడుతుంది
- అప్పర్ మానేరు నేడు మత్తడి దుంకుతున్నది
- అందుకు కారణం సిఎం కేసీఆర్ ముందుచూపే
- సిరిసిల్ల జిల్లా ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్17 : కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి.. మల్లన్నసాగర్‌ను నింపి, కూడవెల్లి వాగు ద్వారా మన బీళ్లకు మళ్లుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నెత్తురు బారిన ఈ నేలలో నీళ్లు పారుతున్నాయి. కన్నీళ్లు కారిన ఈ నేలలో సాగు తాగు నీరు పుష్కలంగా వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కలలో కూడా ఊహించని సంక్షేమం, అభివృద్ధి జరిగిందని కేటీఆర్ తెలిపారు. అంతే కాదు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అభివృద్ధి జరుగుతోంది. మన కండ్ల ముందు కనబడుతుంది. అప్పర్ మానేరు మత్తడి దుంకుతున్నది అంటే దానికి కారణం కేసీఆర్. సిరిసిల్ల నేతన్నల జీవితాలు, బతుకులు మారాయి. ఇది నేతల, చేతల, చేనేతల ప్రభుత్వం. సిరిసిల్ల ఇవాళ కలలో ఊహించని విధంగా జిల్లా అయింది. 90 కిలోమీటర్ల పోయే బాధ తప్పింది. మన సిరిసిల్లలోనే కలెక్టర్,ఎస్పీ, జిల్లా అధికారులందరూ కొలువుదీ రారు. ఇవాళ జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఇంజినీరింగ్ కాలేజీ, వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీతో పాటు అన్ని విద్యాసంస్థలు ఇచ్చారు. కేజీ టు పీజీ విద్యను కూడా ఇక్కడే మొదటిసారిగా ప్రారంభించారని కేటీఆర్ తెలిపారు. జిల్లాలో ఆరున్నర మీటర్లు భూగర్భ జలాలు పెరిగాయి. ఐఏఎస్ అధికారుల శిక్షణలో సిరిసిల్ల గురించి చర్చ జరుగుతుంది. సిరిసిల్లకు అడగకుండానే అన్ని ఇచ్చారు.మాఆడబిడ్డల ఆధారాభిమా నంతో, అన్నదమ్ముల్ల ఆశీర్వాదంతో తప్పకుం డా మళ్లీ గులాబీ జెండా ఎగురవేస్తాం. మీ నాయకత్వా నికి మళ్లీ సిరిసిల్ల జై కొడుతుంది. హ్యాట్రిక్ సీఎం కోసం సిరిసిల్ల ప్రజలు ఆశీర్వా దం ఇస్తారు. మీ ప్రేమ, ఆశీర్వాదం భవిష్యత్ లో కూడా ఉండా లని కోరుకుంటున్నాను అని పేర్కొంటూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.



# మోసపూరిత మాటలు నమ్మొద్దు









- ఆత్మహత్యలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నా.. వాళ్లను నమ్మొద్దు
- అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నాం
- చేనేతల కోసమే బతుకమ్మ చీరలు తీసుకొచ్చాం
- మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీదే అధికారం
- ఒకప్పుడు ఆత్మహత్యలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నా
- సిరిసిల్లలో ఒకప్పుడు చేనేతల ఆత్మహత్యలు ఉండేవి
- మానేరు ప్రాజెక్టు సిరిసిల్లను సస్యాశ్యామలం చేసింది
- సిరిసిల్లలో ఎంతో అభివృద్ధి జరిగింది

సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్17 : రైతుల కోసమే ధరణిని తీసుకువచ్చాం.. సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం.. మోసపూరిత మాటలు నమ్మొద్దు అంటూ భారత రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ టార్గెట్ గా నిప్పులు చెరిగారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. చేనేతల కోసమే బతుకమ్మ చీరలు తీసుకొచ్చామని.. కొందరు రాజకీయం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఓట్ల అబద్దాలు చెప్పలేదని.. ఇచ్చిన హామీలను అమలు చేసి చూపుతున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీయే అధికారం చేపడుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్లలో ఒకప్పుడు ఆత్మహత్యలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నానని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. 70 ఏళ్ల రాజకీయ చరిత్రలో సిరిసిల్లలో ఎన్నో సార్లు పర్యటించానని, సమైక్య పాలనలో నాశనం అయిపోయిందంటూ కేసీఆర్ పేర్కొన్నారు. అప్పర్ మానేరు ప్రాజెక్టుతో జలధార పరుగులు పెడుతున్నదంటూ పేర్కొన్నారు. నిండు కుండలా మారి మానేరు ప్రాజెక్టు సిరిసిల్లను సస్యాశ్యామలం చేసిందన్నారు. సిరిసిల్లలో ఎంతో అభివృద్ధి జరిగిందంటూ పేర్కొన్నిరు. సిరిసిల్లలో ఒకప్పుడు చేనేతల ఆత్మహత్యలు ఉండేవని.. చేనేతల అభివృద్ధి కోసం కేటీఆర్ ఎంతో చేశారంటూ అభినందించారు. 24 గంటల కరెంట్ విషయంపై మరోసారి కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ అంటూ చెప్పిందని.. మోసపూరిత హామీలను నమ్మొద్దంటూ కేసీఆర్ పేర్కొన్నారు. ఓట్ల కోసం మోసపూరిత హామీలతో వస్తారని.. కాంగ్రెస్ ను నమ్మవద్దంటూ సూచించారు. మరికొందరు మతాల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తారని జాగ్రత్తగా ఉండాలంటూ సూచించారు. మరోసారి గులాబీ పార్టీని ఆశీర్వదించాలంటూ కేసీఆర్ కోరారు. జన్మభూమిని మించిన స్వర్గం లేదని.. సిద్ధిపేట గడ్డ తనను నాయకుడ్ని చేసిందని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం ఆయన సిద్ధిపేటలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతూ, సిద్ధిపేట తనను తెలంగాణకు ముఖ్యమంత్రికి చేసిందని, సిద్ధిపేట రుణం జన్మలో ఏమిచ్చినా తీర్చుకోలేనన్నారు. "సిద్ధిపేటతో ఎంతో అనుబంధం నాకు ఉంది. సిద్ధిపేటలో నేను తిరగని పల్లె, ప్రాంతం లేదు. "చింతమడకలో నేను చిన్నవాణ్ణిగా ఉన్నప్పుడు మా అమ్మకు ఆరోగ్యం దెబ్బతింటే ఓ ముదిరాజ్ తల్లి నాకు పాలు పట్టింది" అంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సీఎం కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. "సిద్ధిపేట మిగతా 2లో..

**సిద్దిపేటలో ఎమ్మెల్యేగా నేను ఉన్నా.. హరీశ్‌రావు మాదిరి అభివృద్ధి చేయలేకపోయేవాడిని. సిద్దిపేటకు మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. సిద్దిపేటకు హరీశ్‌రావు పట్టుబట్టి ఐటీ హబ్‌ను తెచ్చారు. రాష్ట్రంలోనే సిద్దిపేట అంటేనే ఒక గౌరవం, ప్రత్యేకత. గత ఎన్నికల్లో లక్ష పైచిలుకు మెజార్టీతో హరీశ్‌రావును గెలిపించారు. ఈ ఎన్నికల్లో లక్ష మెజార్టీ రికార్డును బద్దలుకొట్టాలి. ప్రతి ఎస్సీ కుటుంబానికి దళితబంధు ఇవ్వడమే కేసీఆర్ లక్ష్యం. దళితబంధు, బీసీలకు ఆర్థిక సాయం.. నిరంతరం సాగే పథకాలు. విడతల వారీగా అన్ని కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తాం. - సీఎం కేసీఆర్**

## స్కిల్ కేసులో సుప్రీంలో ముగిసిన విచారణ

- స్కిల్ కేసులో సుప్రీంలో ముగిసిన విచారణ
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం
- శుక్రవారం వరకు ఎదురుచూపులు
- సుప్రీం రుష్పై సర్వత్రా ఉత్కంఠ

వివరాలు 2లో..

## 8 రోజుల్లో వందకోట్లు

- ఓట్ల పండుగలో నోట్ల జాతర
- తనిఖీలు చేస్తున్న పోలీసులు
- గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు వెలికితీత

వివరాలు 2లో..

## ప్రజానాడి





## 2035 నాటికి అంతరిక్ష కేంద్రం

# ఏర్పాటు చేయాలి

### 2040 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీయుడు ఉండాలి

### ఇస్రోకు మోదీ కీలక లక్ష్యాలు దిశానిర్దేశం



న్యూఢిల్లీ,అక్టోబర్17 : రోదసీ రంగంలో అప్రతిహత విజయాలతో దూసుకెళ్తున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)కు కీలక లక్ష్యాలు నిర్దేశించారు ప్రధాని నరేంద్ర మోదీ. 2040 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీ యుడిని పంపే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. 2035 నాటికి భారత స్పేస్ సెంటర్?ను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఇస్రో) ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గగన్?యాన్ మిషన్ ఏర్పాట్లపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమీక్షించారు. త్వరలోనే మానవరహిత ఫ్లైట్ టెస్టులు నిర్వహించేందుకు ఇస్రో సన్నద్ధ మవుతున్న నేపథ్యంలో ప్రధాని.. ఆ వివరాలను మంగళవారం అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. అంతరిక్షంలోకి మనుషులను పంపేందుకు భారత్ చేపట్టనున్న ఈ తొలి మిషన్.. 2025లో జరిగే అవకాశం ఉందని పీఎంఓ పేర్కొంది. అక్టోబర్ 21న గగన్‌యాన్ తొలి ఫ్లైట్ టెస్టును ఇస్రో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా.. మరిన్ని కొత్త పరిశోధనలు చేపట్టాలని ఇస్రో శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు ప్రధాని మోదీ. భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. 2040 నాటికి చంద్రుడిపై తొలి భారతీయుడిని పంపించాలని ఇస్రో శాస్త్రవేత్తలకు మోదీ సూచించారు. 2035 నాటికి అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అంగారక గ్రహంపైకి ల్యాండర్‌ను పంపించాలని మోదీ పేర్కొన్నారు. శుక్రగ్రహం వద్దకు ఆర్బిటార్‌ను పంపించే మిషన్‌పై పని చేయాలని సూచించారు. మిగతా 2లో..

## హుస్నాబాద్ కదన రంగంలో

# బిఆర్ఎస్ పై కాంగ్రెస్ గెలిచేనా?

- కాంగ్రెస్ శ్రేణుల్లో అంతర్ మదనం
- పొన్నం పోటీతో కార్యకర్తల్లో అయోమయం
- ప్రవీణ్ రెడ్డి వైపే ప్రజానీకం





భీమదేవరపల్లి అక్టోబర్ 17 (ప్రజామంటలు) : హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో అయోమయం నెలకొంది. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ బాబు జోరుగా ప్రజల్లో చొచ్చుకొని పోతుండగా కాంగ్రెస్ క్యాడర్ తమ నాయకుడు ఎవరని వాపోతున్నారు. ఓవైపు మాజీ ఎంపీ, ఓవైపు మాజీ ఎమ్మెల్యే ఇద్దరు నేతలు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. నియోజకవర్గంలో కెసిఆర్ సభతో గులాబీ శ్రేణుల్లో జోష్ నింపగా కాంగ్రెస్ కలవరానికి గురవుతుంది. వాస్తవానికి స్థానికంగా బలమైన నాయకులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కావడంతో పాటు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. పొన్నం తన సొంత ఇలాక కరీంనగర్ ని కాదని హుస్నాబాద్ రావడంపై స్థానిక కాంగ్రెస్ నాయకులలో చీలిక వచ్చింది. ఇప్పటికే ప్రవీణ్ రెడ్డి మిగతా 3లో..

## డబ్బు, మద్యంతో ఎన్నికలు గెలవాలని కేసీఆర్? చూస్తున్నారు

- అందుకే సవాల్? స్వీకరించలేదు
- గన్‌పార్కు వద్ద తీవ్ర ఉద్రిక్తత
- పోలీసులకు, కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం

హైదరాబాద్,అక్టోబర్17 : హైదరాబాద్ గన్‌పార్కు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచకుండా ఉండాలని కేసీఆర్‌కు ఛాలెంజ్ విసిరిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అమరవీరుల ముందు ప్రమాణం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఆయన్ను అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. రేవంత్ అరెస్టుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ మిగతా 3లో..



## నా బిడ్డ చావుకు కారకులను ఉరిశిక్ష వేయాలి



వరంగల్,అక్టోబర్17 : తన బిడ్డ చావుకు కారణమైన వాడికి ఉరిశిక్ష వేయాలని మృతి ప్రవళిక తల్లి విజయ డిమాండ్ చేసింది. మీ రాజకీయాల్లోకి తమ కుటుంబాన్ని లాగకండి.. మమ్మల్ని టార్చర్ పెట్టకండి అని ఆమె విజ్ఞప్తి చేశారు. రెండు సంవత్సరాల నుంచి తన బిడ్డను హైదరాబాద్‌లో చదివించుకుంటున్నానని విజయ తెలిపారు. నా కుమారుడు కూడా అక్కడే చదువుకుంటున్నాడు. ఎండల కాయ కష్టం చేసి పిల్లలను చదివిస్తున్నాం. మా పిల్లలకు ఆ కష్టం రాకూడదు అని అక్కడ పంపి చదివిపిస్తున్నాం. కానీ, వాడు మా పిల్లను వేధించాడు. వాడి టార్చర్ భరించలేక మా అమ్మాయి కనీసం మాతో కూడా చెప్పుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నా బిడ్డను చావుకు కారణమైన వాడిని శిక్షించాలి. వాడిని బయటకు రాకుండా చేయాలి. నా బిడ్డ కష్టం వేరే వాళ్లకు రాకూడదు. మీకు పార్టీల పరంగా ఏమైనా గొడవలు ఉంటే మీరు చూసోకండి అంతే కానీ మా కుటుంబాన్ని అందులో లాగకండి. నా బిడ్డను చావుకు కారణమైన వాడిని మాత్రం బయటకు రానీయకండి.. వాడికి శిక్ష వేయండి అని ప్రవళిక తల్లి విజయ డిమాండ్ చేసింది.

## కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునిగినట్టే : సత్యవతి రాథోడ్



మహబూబాబాద్,అక్టోబర్17 : తెలంగాణ రాష్ట్రం వచ్చాక దుర్భిక్షం పోయి సుభిక్షం అయింది. సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర సంపదను పెంచి ఆ సంపదను ప్రజలకు పెంచుతున్నదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రజల ఆదాయం పెరిగింది, ఉపాధి అవకాశాలు పెరిగి మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్. 2014, 2018 ఎన్నికల్లో పట్టిన గతే కాంగ్రెస్, బీజేపీకి పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కానీ హామీలను ఇస్తున్నారు. ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే ఇక్కడ ప్రజలు కొంతైనా నమ్మేవారని పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి, ఇప్పుడు డబ్బులకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్లు అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని చెప్పినా ప్రజలు కేసీఆర్‌ను మాత్రమే నమ్ముతారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొంటారు.

## పెద్దపల్లిలో కాంగ్రెస్‌కు షాక్

### కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన ఓదెల జెడ్పీటిసి

పెద్దపల్లి,అక్టోబర్17 : పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఓదెల జడ్పీటీసీ సభ్యుడు గంట రాములు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే టికెట్‌ను గంట రాములు ఆశించారు. టికెట్ దక్కకపోవడంతో పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో గంట రాములు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్యాయం, ఆత్మగౌరవం లేని చోట ఉండేది లేదన్నారు. పార్టీ టికెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి రూ. 50,000లు తీసుకున్నారని ఆరోపించారు. తమకు 80 మందికి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు.. మాతో మాట్లాడలేదు. తెలంగాణ బీసీలకు కనీసం గౌరవం లేదని మండిపడ్డారు. తుమ్మల నాగేశ్వర్ రావు రెండుసార్లు ఓడితే గొప్పనాయకుడు ఎలా అయ్యారు..? రెండుసార్లు ఓడిన పొన్నాల సిగ్గులేదనే మాటలు పడాలా..? అని గంట రాములు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం లేదు.. రాబోయే రోజుల్లో తమ కార్యాచరణను ప్రకటిస్తాం. అన్యాయం జరిగిన చోట ఆత్మగౌరవం లేని చోట ఉండేది లేదు. రేపు మరింత ముఖ్యులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేస్తానని గంట రాములు ప్రకటించారు.

## పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

### ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి,అక్టోబర్17 : తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులు వంద మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిం చిందన్నారు. వందల కోట్ల రూపాయలతో యాదాద్రి ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ మాయమాటలతో ఓట్లు అడుగుతుందని వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మల్లాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కర్రె బీరుమల్లయ్య, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, యువజన విభాగం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ,అక్టోబర్17 : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. తాజాగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కూటికంటి నరేశ్ గౌడ్ నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కోడకండ్ల మండలం, పాఖాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుగల్ల యాకయ్య, కొంగరి శ్రీను, అలాగే ఏడునూతల గ్రామానికీ చెందిన కాంగ్రెస్ నాయకులు నాయకులు, కార్యకర్తలు పెద్ద వంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు నవీన్, పాలకుర్తి సర్పంచ్ యాకాంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

హైదరాబాద్ అక్టోబర్17 : తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వ హించారు. తెలంగాణా సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ పండగకు సచివాలయంలోని ఉన్నతాధికారుల నుంచి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. బతుకమ్మ, కోలాట పాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు.

# స్కిల్ కేసులో సుప్రీంలో ముగిసిన విచారణ

### స్కిల్ కేసులో సుప్రీంలో ముగిసిన విచారణ
### తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం
### శుక్రవారం వరకు ఎదురుచూపులు
### సుప్రీం ర్పుపై సర్వత్రా ఉత్కంఠ

న్యూఢిల్లీ,అక్టోబర్17 : స్కిల్ డెలవప్‌మెంట్ కేసులో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసుకున్న పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ పూర్తయింది. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. చంద్రబాబుకు ఈ సందర్భంగా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు లాయర్లు కోరారు. అయితే తాము మెయిన్ పిటిషన్ పై వాదనలు విన్నామని.. దానిపై తీర్పు వెల్లడిస్తామని ధర్మాసనం తెలిపింది. మధ్యంతర బెయిల్ పై నిర్ణయం తీసుకోలేమని పరోక్షంగా చెప్పినట్లయింది. దీంతో చంద్రబాబుకు తీర్పు వచ్చే వరకూ ఉత్కంఠ కొనసాగనుంది. శుక్రవారం లోపే తీర్పు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు దాఖలు చేసిన ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ ఎస్ఎల్పీ పై విచారణ ఆ రోజుకు ధర్మాసనం వాయిదా వేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రిటర్న్ ఆర్గ్యుమెంట్స్ రాతపూర్వకంగా ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించింది. తాము కూడా అవసరమైతే లిఖితపూర్వక వాదనలు సమర్పిస్తామని చంద్రబాబు తరపు లాయర్ సాల్వే సుప్రీంకోర్టుకు తెలిపారు. ధర్మాసనం అందుకు అంగీకరించింది. మధ్యాహ్నం 2 గంటలకు విచారణ ప్రారంభమైన ముకుల్ రోహత్గీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. చంద్రబాబుకు 17ఏ సెక్షన్ వర్తించదన్నారు. వాదనల సందర్భంగా ధర్మాసనం పలు సందేహాలను లెవనెత్తింది. విచారణ ప్రారంభమయ్యే సరికి.. సెక్షన్ 17ఏ ఉంది కాబట్టి వర్తిస్తుందని న్యాయమూర్తి ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. గంటకుపైగా వాదనలను ప్రభుత్వం తరపు న్యాయవాది రోహత్గీ వినిపించారు. తర్వాత చంద్రబాబు తరపు లాయర్ వాదించారు. చంద్రబాబు తరపున వర్చువల్‌గా వాదనలు వినిపించిన సాల్వే.. చట్ట సవరణను ముందు నుంచి వర్తింపచేసే అంశంపై వాదనలు వినిపించారు. చట్టసవరణను ముందు నుంచి వర్తింపచేసే అంశంపై పలు తీర్పులను ఉటంకించారు. 2019 నాటి 'శాంతి కండక్టర్స్' కేసును ప్రస్తావించారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఏ చట్టం కింద రక్షణ ఉంటుందని.. రాజకీయ కక్ష సాధింపులు లేకుండానే ఈ సెక్షన్ తీసుకు వచ్చారని.. ఎన్నికలకు ముందు ఈ తరహా రాజకీయ సాక్ష సాధింపులు ఉంటాయన్నారు. ఈ కేసులో రిమాండ్ సమయంలో చంద్రబాబు చేర్చారని.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా 17ఏ వర్తిస్తుందని సాల్వే అన్నారు. రిమాండ్ రిపోర్టు, కౌంటర్ అఫిడవిట్లు మొత్తం ఆరోపణలతో నిండి ఉన్నాయని .. విపక్ష నేతను విచారించ డం తమ హక్కుగా ఈ ప్రభుత్వం భావిస్తోందన్నారు. చంద్రబాబుకు 17ఏ సెక్షన్ వర్తిస్తే మొత్తం కేసులన్నీ తేలిపోయే అవకాశం ఉండంతో.. సుప్రంకోర్టు తీర్పుపై ఆసక్తి వ్యక్తమవుతోంది. బాబు తరపున హరీష్ సాల్వే, సిద్దార్థ్ లుథ్రా.. ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు వాడివేడీగా సాగాయి. వాదనలు విన్న తర్వాత తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ప్రస్తుతం ఈ కేసులో న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేస్తూ సుప్రీం కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. కోర్టుకు అవసరమైతే లిఖితపూర్వక వాదనలు సమర్పిస్తానని హరీష్ సాల్వే తెలిపారు. సాల్వే విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. దీంతో ఈ తీర్పును దేశ అత్యున్నత న్యాయస్థానం రిజర్వ్ చేసింది. అయితే మంగళవారం నాడు వాదనలు మాత్రమే ముగిశాయి. ఇరువురి వాదనలు పరిశీలించడానికి సమయం పడుతుండటంతో శుక్రవారానికి వాయిదా పడింది.




# 8 రోజుల్లో వందకోట్లు..

### తెలంగాణలో ఓట్ల పండుగలో నోట్ల జాతర
### ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తున్న పోలీసులు
### గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు వెలికితీత

హైదరాబాద్, అక్టోబర్17 : ఇన్నాళ్లు బ్లాక్ మనీ పుట్టల్లో తల దాచుకున్న కట్టల పాములు ఇప్పుడు బుసలు కొడుతూ బయటకొస్తున్నాయి. ఓట్ల పండుగలో నోట్ల జాతర జరుగుతోంది. తెలంగాణ దంగల్‌లో నగదు, నగల తాయిలాల సిత్రాలు తళుక్కుమంటున్నాయి.కోడ్ కూసిందో లేదో పట్టుకుంటే కోట్లు బయటపడుతున్నాయి. పోలీసులు ఎక్కడ తనిఖీలు చేసినా. నోట్ల కట్టలు.. గుట్టలు గుట్టలుగా పట్టుబడుతున్నాయి. కోట్లాది రూపాయల నగదు.. మద్యం, గోల్డ్.. పలు రకాల వస్తువులు ఇలా అన్ని కూడా రూ.101 కోట్ల మార్క్ దాటయి. షెడ్యూల్ వచ్చిన అనతి కాలంలోనే రూ.101 కోట్ల మార్క్ దాటడం ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా అధికారులు ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని కవాడిగూడలో పోలీసుల తనిఖీల్లో ఏకంగా 2 కోట్ల 9 లక్షల నగదు పట్టుబడింది. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి.. కారు సహా పైలట్ బైక్‌ను సీజ్ చేశారు. ఇక మియాపూర్‌లో కారులో చెక్ చేస్తే 17 కేజీల బంగారం.. 17 కేజీల వెండి దొరికింది. బిల్లులు చూపకపోవడంతో సరుకును స్వాధీనం చేసుకుని ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీల్లో 99 లక్షలు పట్టుపడ్డాయి. కరీంనగర్‌లో ఓ వాహనంలో 2 కోట్ల 36లక్షల 50వేల క్యాష్ పట్టుబడింది. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం లాల్ కోట చౌరస్తా చెక్ పోస్ట్ దగ్గర తనిఖీల్లో భారీ నగదు పట్టుబడింది. రాయచూర్ నుంచి నల్గొండ వెళ్తున్న డీసీఎం వాహనంలో ఆరుగురి దగ్గర 35లక్షల 49వేలు పట్టుకుని సీజ్ చేసిన పోలీసులు. నల్గొండ జిల్లా వాడపల్లిలో 3.04 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 8కోట్ల మేర నగదు, 40 లక్షల విలువైన మద్యం, కోటి రూపాయల విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణలో ఇప్పటివరకు 56 కోట్ల రూపాయల వరకు నగదు సీజ్ చేశారు పోలీసులు. ఇప్పటి వరకు దాదాపు 72 కిలోల వరకు బంగారం, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. 429 కేజీల వెండి, 42 వజ్రాలను స్వాధీనం చేసుకున్నారు. బంగారం, వెండి, డైమాండ్ల విలువ దాదాపు 39 కోట్లు ఉంటుంది. మరోవైపు 7 కోట్ల రూపాయల విలువైన మద్యం, మాదక ద్రవ్యాలను ఇప్పటిదాకా స్వాధీనం చేసుకున్నారు. గత వారం రోజుల్లో 50 వరకు వైన్‌షాపులకు సంబంధించి 3 కోట్ల వరకు నగదు సీజ్ చేశారు. మొత్తం విలువ రూ.101కోట్ల మార్క్ దాటినట్లు అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో అక్టోబర్ 9 నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని అప్పటి నుంచి తెలంగాణలో ఎన్నికలకు సంబంధించిన నగదు పెద్ద మొత్తంలో పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం కూడా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పట్టుబడిన సొమ్ముతో సమానమని అధికారులు తెలిపారు. తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ సరిహద్దులతో పాటు.. తెలంగాణ వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు సమీపంలో పోలీసులు తనిఖీలు జరిపారు. కర్నూలు నుంచి హైదరాబాద్ వెళుతున్న కారులో 26 లక్షల 50 వేల 600 వందల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్‌లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ దగ్గర తనిఖీలు చేపట్టారు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య. ఇక మంచిర్యాల జిల్లా నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు జరిపారు డీసీపీ సుధీర్. మహారాష్ట్ర నుంచి తెలంగాణకు నగదు తీసుకురాకుండా ఉండేందుకు తనిఖీలు ముమ్మరం చేశారు.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

### సీఎం కేసీఆర్ వెంటే తెలంగాణ సమాజం
### గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్,అక్టోబర్17 : తెలంగాణ రాష్ట్రం వచ్చాక దుర్భిక్షం పోయి సుభిక్షం అయింది. సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర సంపదను పెంచి ఆ సంపదను ప్రజలకు పెంచుతున్నదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రజల ఆదాయం పెరిగింది, ఉపాధి అవకాశాలు పెరిగి మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్. 2014, 2018 ఎన్నికల్లో పట్టిన గతే కాంగ్రెస్, బీజేపీకి పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కానీ హామీలను ఇస్తున్నారు. ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే ఇక్కడ ప్రజలు కొంతైనా నమ్మేవారని పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి, ఇప్పుడు డబ్బులకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్లు అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని చెప్పినా ప్రజలు కేసీఆర్‌ను మాత్రమే నమ్ముతారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొంటారు.

## అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ గెలిపించాలి

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,అక్టోబర్17 : రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని మంత్రి గంగుల కమలాకర్ కోరారు. కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు భేషుగ్గా ఉన్నాయన్నారు. శాంతి భద్రతలు ఉన్నచోటే అభివృద్ధి బాగా జరుగుతుందన్నారు. కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ క్షేమంగా ఉంటుందని స్పష్టం చేశారు. అభివృద్ధి.. ఆహ్లాదం.. ఆధ్యాత్మికానికి మారుపేరు కరీంనగర్.. మీ ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేశాను. ఇంకా చేయాల్సి ఉందన్నారు. సమస్యలు చూసి పారిపోలేదు%ా% పోరాటం చేశానని తెలిపారు. మరోసారి అవకాశం ఇచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో నాలుగోసారి బరిలో దిగుతున్నాను.. తనను ఆశీర్వదించండి అని గంగుల కమలాకర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్‌లో గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడారు. చారిత్రక నగరం కరీంనగరం.. ఉద్యమాలకు పెట్టింది పేరు ఈ గడ్డ అని మంత్రి గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం సింహగర్జనతో సమరశంఖాన్ని పూరించింది ఇక్కడి నుంచే అని తెలిపారు. ఎన్నో ఉద్యమాలకు, పోరాటాలకు వేదికగా నిలిచిన ఘనత కరీంనగర్‌ది అని పేర్కొన్నారు. తనను మూడు సార్లు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు.. సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ పదేండ్ల కాలంలో నగరాన్ని గొప్పగా అభివృద్ధి చేశామని చెప్పారు. కరీంనగర్‌లో మట్టి రోడ్డు లేకుండా చేశామని స్పష్టం చేశారు. విలువైన ఓటును వృధా చేయొద్దు.. అభివృద్ధికి పట్టం కట్టండి అని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వలాభం కోసం స్వార్థం కోసం పోటీ చేసేవారిని ఆదరించొద్దని సూచించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. 9వ తేదీన తొలి నామినేషన్.. 10వ తేదీన 2వ నామినేషన్ దాఖలు చేస్తానని తెలిపారు. బొమ్మకల్ హనుమాన్ టెంపుల్ నుండి ప్రచారం ప్రారంభిస్తానని చెప్పారు.2018 ఎన్నికల్లో తనను ఓడించేందుకు కుట్రలు పన్నారని ఈటెల చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఈటెలది దుర్మార్గపు ఆలోచన. కేసీఆర్ ఇచ్చిన బీఫామ్ తమకు పవిత్ర గ్రంథంతో సమానం అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఫోటోతో గెలిచి.. ఏళ్ళ తరబడి పదవులు అనుభవించిన ఈటెల ఇప్పుడు కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం సరికాదని గంగుల కమలాకర్ మండిపడ్డారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాడె మోసిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్,అక్టోబర్17 : పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎప్పుడూ ముందే ఉంటారు. తాజాగా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోలా రామ్మూర్తి మంగళవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మంత్రి రామ్మూర్తి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొని పాడె మోశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ప్రైవేట్ బస్సులు, లారీల్లో డ్రగ్స్? సరఫరా.. ముగ్గురు నిందితుల అరెస్ట్

హైదరాబాద్,అక్టోబర్17 : ప్రైవేట్ బస్సులు, లారీలు, బొలెరో వాహనాల్లో సరుకుల మాటున మాదక ద్రవ్యాలు తరలిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నేరేడ్?మెట్ పోలీస్టేషన్ పరిధిలో రాజస్థాన్ నుంచి హైదరాబాద్?కు మాదక ద్రవ్యాలు తరలిస్తున్న మనోజ్ అనే నిందితుడిని అరెస్ట్ చేశారు. నేరేడ్‌మెట్ పోలీసులతో కలిసి ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు రాజస్థాన్‌కు చెందిన మనోజ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులు రాజస్థాన్ నుంచి నగరానికి ప్రైవేట్ బస్సుల్లో, లారీల్లో సజ్జల లోడ్ మధ్యలో డ్రగ్స్ పెట్టి తీసుకొస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడి నుంచి రూ.6 లక్షల విలువ చేసే 50 గ్రాముల ఎండీఎంఏ, చరవాణి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటూ.. అవసరం ఉన్న వారికి రాజస్థాన్ నుంచి తీసుకువచ్చి.. గ్రాము రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో మరో నిందితుడు పూనం చంద్ పరారీలో ఉన్నట్లు వివరించారు. మరో కేసులో ఉప్పల్ పోలీసులతో కలిసి ఎల్బీ నగర్ ఎస్‌వోటీ పోలీసులు గంజాయి తరలిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. సీలేరు నుంచి మహారాష్ట్రకు బొలెరో వాహనంలో తరలిస్తున్న 80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నాగోల్?కు చెందిన కుంచల శ్రీను, అనకాపల్లికి చెందిన కల్ల రాములు అనే ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు.. గంజాయితో పాటు బొలెరో వాహనం, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలతో పోలీసుల తనిఖీలు ఎక్కువయ్యాయి. కొంతకాలంగా తెలంగాణ పోలీసులు డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఏర్పాటు తరువాత మాదర ద్రవ్యాల విక్రేతలపై ఉక్కుపాదం మోపుతున్నారు. పటిష్టమైన నిఘా వ్యవస్థ, ఇన్?ఫార్మర్ల సాయంతో నగరంలో ఇప్పటికే చాలాసార్లు దాడులు నిర్వహించి డ్రగ్స్ పట్టుకున్నారు. ఇటీవల టాలీవుడ్?తో సంబంధం ఉన్న వ్యక్తులకు కూడా డ్రగ్స్‌తో సంబంధం ఉందన్న విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు.

## బండ్లగూడ డిపోలో ఆర్టీసీ మహిళా కండక్టర్ ఆత్మహత్య

### ఆత్మహత్యపై విచారణ జరిపించాలని సిబ్బంది ఆందోళన

హైదరాబాద్,అక్టోబర్17 : నాగోల్ బండ్లగూడ డిపోలో ఆర్టీసీ మహిళా కండక్టర్ ఆత్మహత్యపై విచారణ జరిపించాలని సిబ్బంది ఆందోళనకు దిగారు. అధికారుల వేధింపులే ఆత్మహత్యకు కారణమని తోటి ఉద్యోగులు ఆరోపిస్తుండగా.. అలాంటిదేమీ లేదని అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై ఎండీ స్పందించి తమకు న్యాయం చేయాలని మృతురాలి తల్లి విజ్ఞప్తి చేస్తోంది. కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని, టార్గెట్ల పేరుతో విధింపులు ఆపాలని... లేకుంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. బండ్లగూడ డిపోలో పనిచేస్తున్న శ్రీవిద్య.. రెండ్రోజుల కిందట స్లీపింగ్ టాబ్లెట్స్ మింగేసింది. గమనించిన కుటుంబసభ్యులు హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూసోమవారం చనిపోయింది . శ్రీవిద్య డ్యూటీ చేసే రూట్‌లో హై టెన్షన్ లైన్ కారణంగా బస్టాప్ మార్చా రని, డ్యూటీలో భాగంగా ఓ కాలనీకి బస్ వెళ్లకపోవటంతో ఫిర్యాదు వచ్చింది. దీనిపై డ్రైవర్‌ను, కండక్టర్ శ్రీవిద్యను అధికారులు మందలించారని సిబ్బంది తెలిపారు. ఆ కారణంతోనే మహిళా కండక్టర్ సూసైడ్ చేసుకుందని వాపోయారు. ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జోక్యం చేసుకొని విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృతురాలి తల్లి, తోటి ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

ఆదిలాబాద్,అక్టోబర్17 : ఆదిలాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం ఆయన ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ ఎక్స్‌రోడ్ నుంచి భోరజ్ మండలం కేంద్రం వరకు నాలుగు కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్–44 మీదుగా వందలాది మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు అనంతరం భోరజ్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు.

# కంటోన్మెంట్‌లో సాగునీటి గోసను తీర్చిన బీఆర్ఎస్‌ను గెలిపించాలి

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్,అక్టోబర్17 : చెప్పింది చేసే దమ్మున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం లీ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన కంటోన్మెంట్ నియోజకవర్గ పార్టీ సర్వసభ్య సమావేశానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా దివంగత సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పార్టీ మేనిఫెస్టో ను చూసి ప్రతిపక్ష పార్టీల మైండ్ బ్లాక్ అయిపోయిందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గ్యాస్ సిలెండర్ ధరను 1200 రూపాయలకు పెంచితే 400 రూపాయలకే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. గతంలో కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన హేమా హేమీలు చేయలేని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం కేసీఆర్ సహకారంతో సాయన్న చేశారని తెలిపారు. గతంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు 15 రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా జరిగేదని, సాయన్న, నాటి బోర్డు సభ్యులు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి సమస్యను తీసుకొచ్చి మాదిరిగా నీటి సరఫరా జరిగేలా చేయగలిగారని గుర్తు చేశారు. అర్హులైన అనేకమందికి కల్యాణ లక్ష్మి, శాదీముబారక్, పెన్షన్ లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించేందుకు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు సాయన్న చేసిన సేవలకు గుర్తింపు గానే ఆయన కుమార్తె లాస్య నందితకు గా పోటీ చేసే అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారని, పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి అత్యధిక మెజార్టీతో లాస్య నందితను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బేవరేజేస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నగేష్, అభ్యర్థి లాస్య నందిత, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు బిఆర్ఎస్‌వా..? కాంగ్రెస్‌వా..?

### కాంగ్రెస్ పాలనలో అన్ని కష్టాలే

### ఈసారి బిఆర్ఎస్‌కు 90 స్థానాలు పక్కా : పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం-నీలగిరివార్త(అక్టోబర్17) : కాంగ్రెస్ పార్టీ పరిపాలన ప్రజలకు కొత్తేమీ కాదని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఆ పార్టీ సృష్టించిన అనేక సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సాగునీటి ప్రాజెక్టులు కట్టుకున్నామని వెల్లడించారు. ఖమ్మంలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. తాము అమలుచేస్తున్న అనేక పథకాలను కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పెట్టిందని విమర్శించారు. తాము ఇస్తున్న రైతుబంధును కాపీ కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసరా పింఛను పథకం బీఆర్ఎస్‌దా లేదా కాంగ్రెస్ పార్టీదా అని ఆలోచించాలన్నారు. ఈసారి కూడా తమ పార్టీకి 88 నుంచి 90 స్థానాలు వస్తాయని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాను సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. పదేండ్ల పాటు ఖమ్మం నగర ప్రజలతో మమేకమయ్యానని చెప్పారు. వర్తక, వాణిజ్య సంఘాల వారిపట్ల నిబద్ధతతో పనిచేశానని తెలిపారు. తాను ఖమ్మం భూమి పుత్రుడినని, ఇక్కడే పుట్టాను, ఇక్కడే చదువుకున్నా, నివాసం ఉంటున్నానని చెప్పారు. ఖమ్మం నగర అభివృద్ధి పట్ల తనకున్న ఆత్మత బయటివారికి ఉండదన్నారు. నగరానికి కష్టం వచ్చినప్పుడు ఇప్పుడు తిరిగే నాయకులు కనబడలేదన్నారు. సీఎం కేసీఆర్ ఖమ్మం నగరానికి ఏం కావాలన్నా చేస్తున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి సహకారంతో నగరాన్ని మంత్రి పువ్వాడ ఎంతో అభివృద్ధి చేశారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. నగరాభివృద్ధి కోసం అజయ్ కుమార్‌ను మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వేరే పార్టీలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

# వేముల ప్రశాంత్‌రెడ్డికి కెటిఆర్ పరామర్శ

నిజామాబాద్-నీలగిరివార్త(అక్టోబర్17) :మాతృవియోగంతో బాధలో ఉన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పరామర్శించారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లోని ఆయన నివాసానికి చేరుకున్న మంత్రి కేటీఆర్.. మంజులమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వేముల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ (77) ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో కన్నుమూసిన విషయం తెలిసిందే.

# రైతుబంధును ఐక్యరాజ్యసమితి అభినందించింది : కవిత

### కేసీఆర్ మానస పుత్రిక రైతు బంధు

హైదరాబాద్-నీలగిరివార్త(అక్టోబర్17) : రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని రూ.16 వేలు అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించడం చారిత్రాతమ్మకమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఎకరానికి రూ.8 వేలతో మొదలైన రైతుబంధు సాయాన్ని.. రూ.10 వేలకు పెంచుకున్నామని, వచ్చే ఏడాది నుంచి రూ.12 వేలకు పెంచుతామన్నారు. క్రమంగా ప్రతీ ఏటా పెంచుతూ రూ.16 వేలు అందిస్తామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రైతులకు పంట పెట్టుబడి కోసం స్వతంత్ర్య భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి అందించేందుకు ప్రారంభించిన సీఎం కేసీఆర్ మానస పుత్రిక రైతు బంధు అని చెప్పారు. ఐక్యరాజ్యసమితి సైతం అభినందించిన గొప్ప కార్యక్రమం ఇదని తెలిపారు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపి, తెలంగాణ వ్యవసాయ రంగ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చిన సీఎం కేసీఆర్‌కు అన్ని జిల్లాల్లో అన్నదాతలు మద్దతు పలుకుతుండటంతో.. రానున్న ఎన్నికలలో రైతుల ఆశీర్వాదం కోరుతున్నామన్నారు.

# హుస్నాబాద్ కదన రంగంలో బిఆర్ఎస్ పై కాంగ్రెస్ గెలిచేనా?

గడపగడపకు కాంగ్రెస్ ఇంటింటికి ప్రవీణ్ అన్న పేరుతో నియోజకవర్గం మొత్తం చుట్టి వచ్చారు. అప్పటికే అయోమయంలో ఉన్న క్యాడర్ను ఏకం చేసి కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ నింపారు. గతంలో వాస్తవానికి కాంగ్రెస్ గెలిచే సీటును సిపిఐకి ఇచ్చి కోల్పోయింది. ఇప్పుడు అదే పరిస్థితి నెలకొంది. పొన్నం కరీంనగర్ బీసీ స్థానాన్ని వదిలి రావడం ఏంటి?కరీంనగర్లో బిసి నాయకులు గంగుల కమలాకర్, బండి సంజయ్ లతో హోరా హోరీగా పోరాడాల్సిన పొన్నం ఏ మాత్రం పట్టులేని హుస్నాబాద్ నియోజకవర్గం వైపు ఎందుకు వచ్చాడో ఎవరికి అంతు చిక్కడం లేదు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తుల్లో మొదటివాడు. ఇది కాదనలేని నిజం. సొంత పార్టీ నాయకులు నుంచే పెప్పర్ స్ప్రే చేసినా జై తెలంగాణ నినాదంతో పార్లమెంటులో ముందుండి తెలంగాణ బిల్లు కోసం పోరాడాడు. ప్రజా ఆదరణలో అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా అధికార బిఆర్ఎస్ కు దీటుగా ప్రజాదరణ ఉన్న వ్యక్తిగా ప్రవీణ్ రెడ్డికి మంచి పేరుంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ ఏం నిర్ణయం తీసుకుంటుందోనని కాంగ్రెస్ కార్యకర్తల్లో కలవరం మొదలైంది. మరి కొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండగా ఇప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో ఏ నిర్ణయం తీసుకోకపోవడం కార్యకర్తలను గందరగోళానికి గురిచేస్తుంది.

# డబ్బు, మద్యంతో ఎన్నికలు గెలవాలని కేసీఆర్? చూస్తున్నారు

నేతలు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారింది. ఎన్నికల సమయంలో నగదు, మద్యం ఏరులై పారుతుందని ప్రతి ఒక్కరికి తెలుసు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో భారీ నగదు, మద్యాన్ని పోలీసులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రలోభాలను తగ్గించేందుకు ఓవైపు ఎన్నికల అధికారులు.. మరోవైపు పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఎలక్షన్?లో ఎటువంటి ప్రలోభాలు పెట్టకూడదని.. డబ్బు, మద్యం పంచకుండా ప్రచారం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్?కు సవాల్ విసిరారు. ఈ సవాల్?లో భాగంగా.. ఇవాళ హైదరబాద్?లో అమరవీరుల స్థూపం ప్రమాణం చేసేందుకు వెళ్లారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు రేవంత్? రెడ్డి ని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఓ వాహనంలో ఆయన్ను గాంధీ భవన్?కు తరలించారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు కేసీఆర్ సర్కార్ తీరుపైనా విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడుకుంటోందని మండిపడ్డారు. గ్రూప్-2 పోస్ట్?పోన్?తో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళిక విషయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన డీసీపీపై కేసు పెడతామని రేవంత్ రెడ్డి తెలిపారు. మరణించిన చెందిన అమ్మాయి ఫోన్ సీజ్ చేస్తే సమాచారం బయటకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. సీజ్ చేసిన ప్రవళిక ఫోన్ ఓపెన్ చేయాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలని.. ఫోన్ సమాచారం పై ఫోరెన్సిక్ నివేదిక రాక ముందే డీసీపీ ప్రెస్‌మీట్ ఎలా పెడతారని నిలదీశారు. డీసీపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. మరోవైపు రేవంత్ అరెస్టుతో కాంగ్రెస్? నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు.

# మంత్రి కెటిఆర్ సారథ్యంలో మారిన సిరిసిల్ల రూపురేఖలు

- వ్యవసాయ, పారిశ్రామిక, చేనేత, విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులతో నంబర్‌వన్
- ఒకప్పుడు డిగ్రీ కళాశాల మాత్రమే.. ఇప్పుడు జాతీయ, అంతర్జాతీయ కళాశాలల ఏర్పాటు
- 30,252 మరమగ్గాలు, 204 చేనేత మగ్గాలకు జియోట్యాగింగ్
- 904 మంది కార్మికులకు 3.70 కోట్లు రుణమాఫీ
- రూ.11.6 కోట్లతో 10,849 మరమగ్గాల ఆధునీకరణ





కరీంనగర్-నీలగిరివార్త(అక్టోబర్17) : ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా, అన్నదాతలు, నేతన్నల ఆత్మహత్యలకు నిలయంగా మారిన సిరిసిల్ల.. నేడు మంత్రి కేటీఆర్ సారథ్యంలో అన్ని రంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళ్తున్నది. వ్యవసాయ, పారిశ్రామిక, చేనేత, విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులతో నంబర్‌వన్‌గా నిలిచింది. శ్రీరాజరాజేశ్వర, అన్నపూర్ణ ప్రాజెక్టులతోపాటు మల్కపేట రిజర్వాయర్, మిషన్ కాకతీయ ద్వారా నియోజకవర్గంలో మొత్తం 1.36 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ఒకప్పుడు డిగ్రీ కాలేజీ మాత్రమే ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో ఇప్పుడు.. జాతీయ అంతర్జాతీయ కళాశాలలు ఏర్పాటయ్యాయి. వ్యవసాయ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాల, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల, ప్రభుత్వ మెడికల్ కళాశాల, రూ.16 కోట్లతో గంభీరావుపేటలో అత్యాధునిక కేజీ టు పీజీ క్యాంపస్ ఏర్పాటుచేశారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నెలకొల్పారు. సిరిసిల్ల దవాఖానను అన్ని ఆధునిక వసతులతో అప్‌గ్రేడ్ చేశారు. చీర్లవంచ గ్రామ పరిధిలో 366 ఎకరాల్లో రూ.90 కోట్లతో అక్వా పరిశ్రమ, నర్మాలలో 309 ఎకరాల్లో స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్, సిరిల్లలోని పెద్దూరులో రూ.174 కోట్లతో 60 ఎకరాల్లో అపెరల్ పార్క్ ఏర్పాటుచేశారు. జిల్లెల్లలో కోల్డ్ స్టోరేజ్, వేర్ హౌస్ నిర్మాణాలు చేపట్టారు. జాకీ, సమ్మర్ కుట్టు శిక్షణ కేంద్రాల్లో మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. ఆయా కేంద్రాల ద్వారా దాదాపు 20 వేల మందికి ఉపాధి లభిస్తున్నది. మంత్రి కేటీఆర్ నేతన్నలకు చేతినిండా పని కల్పించడంతోపాటు అన్ని రకాలుగా ప్రో త్సాహం అందిస్తున్నారు. నియోజకవర్గంలోని 30,252 మరమగ్గాలు, 204 చేనేత మగ్గాలకు జియోట్యాగింగ్ చేశారు. 904 మంది కార్మికులకు 3.70 కోట్లు రుణమాఫీ అయ్యాయి. ఒక్కోకార్మికుడు నెలకు రూ.15 నుంచి 20 వేల వరకు వేతనం పొందే అవకాశం కల్పించారు. రూ.11.6 కోట్లతో 10,849 మరమగ్గాలను ఆధునీకరించారు. నేతన్న బీమా ప్రవేశపెట్టారు. నేత కార్మికుడిని యజమానిగా మార్చాలన్న లక్ష్యంతో రూ.387.68 కోట్లతో 88 ఎకరాల్లో వీవింగ్ పార్క్ ఏర్పాటు చేశారు. టెక్స్‌పార్క్‌లో 119 చిన్న తరహా పరిశ్రమలకు రూ.24 కోట్ల విద్యుత్తు రాయితీ మంజూరు చేయించారు. సమీకృత కలెక్టరేట్, పోలీస్ కార్యాలయాలు, సమీకృత మార్కెట్లు, గ్రంథాలయాలు, మహిళ సంఘుల భవనాలు, రహదారులు నిర్మించారు. నియోజకవర్గంలో రూ.246.5 కోట్లతో 4,429 డబుల్ బెడ్రూం నిర్మాణాలకు అనుమతులు మంజూరు కాగా ఇందులో 3,219 నిర్మాణాలు పూర్తి చేశారు. వీటిలో ఇప్పటికే 1801 మంది లబ్ధిదారులకు కేటాయించారు.

# మోసపూరిత మాటలు నమ్మొద్దు



మంచినీళ్ల పథకం రాష్ట్రానికే ఆదర్శం. సిద్దిపేటను హరీష్‌రావు ఎన్నో రెట్లు అభివృద్ధి చేశారు. సిద్ధిపేట అన్ని రకాలుగా అభివృద్ధి చెందింది. తెలంగాణలోనే సిద్దిపేట వజ్రం తునుకలా తయారవుతోంది. ఆరు అడుగుల బుల్లెట్ హరీష్‌రావు సిద్ధిపేటకు అప్పగించా" అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ రోజు సీఎం కేసీఆర్ ఆశీస్సులు, మీ దివెనలతో సిద్ధిపేటకి సేవ చేసే అవకాశం దక్కిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. మరొక్కసారి సీఎం కేసీఆర్ ఆశీర్వదించి నాకు అవకాశం ఇచ్చారు. నాకు శ్వాస ఉన్నంత కాలం, జన్మ ఉన్నంత వరకు సీఎం కేసీఆర్‌కి, సిద్ధిపేట జనాలకే నా జీవితం అంకితం చేస్తాను. మీరు చూపించిన ప్రేమాభిమానాలకు నా చర్మం ఒలిచి మీకు చెప్పులు కట్టించిన తక్కువే. నా చివరి శ్వాస ఉన్నంతవరకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో మీకు సేవ చేస్తాను" అంటూ హరీష్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. ఇది ఎన్నికల ప్రచార సభలా లేదని, మన కలను నిజం చేసిన సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞత సభలా అనిపిస్తుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట దశాబ్దాల కలను నిజం చేసిన నాయకుడు కేసీఆర్. ఆనాటి సీఎం ఎన్టీఆర్‌కు సిద్దిపేట జిల్లా కావాలని కేసీఆర్ వినతి పత్రం ఇచ్చారు. ఇప్పుడు ఆయనే సిద్దిపేటను జిల్లా చేశారు. సిద్దిపేటకి రైలు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే. సిద్ధిపేటకి కాళేశ్వరం నీళ్లు వస్తాయంటే ప్రతి పక్షాలు ఎగతాళి చేశాయి. మూడేళ్లలో కాళేశ్వరం పూర్తి చేసి సిద్దిపేటకి నీళ్లు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దే. తెలంగాణకి సీఎంగా ఉన్న ఆయన వ్యవసాయం చేస్తున్నారు. ఆయన ఓ రైతు బిడ్డ కాబట్టే.. రైతుల బాధలు ఆయనకు తెలుసు" అని హరీష్‌రావు పేర్కొన్నారు. 'సిద్దిపేటకు భారీగా తరలివచ్చిన ఆత్మీయులైన సిద్దిపేట అన్నదమ్ముళ్లు, అక్కాచెల్లెల్లకు హృదయపూర్వక నమస్కారాలు. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ. ఈ మాట అన్నది సాక్షాత్తు శ్రీరామచంద్రుడు. జన్మభూమిని మించిన స్వర్గం లేదు. సిద్దిపేట పేరు విన్నా.. సిద్దిపేట భూమికి వచ్చినా.. సిద్దిపేట నా మనసులో కలిగే భావన ఇది. ఈ సిద్దిపేట గడ్డ నన్ను సాదింది. చదువు చెప్పింది. నాకు రాజకీయ జన్మనిచ్చింది. నన్ను నాయకున్ని చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యేంత ఎత్తుకు పెంచిన గడ్డ నా గడ్డ అని గర్వంగా మనవి చేసుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా యావత్ దేశమే ఆశ్చర్యపడేలా.. అనేక రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నా అంటే ఈ గడ్డ నుంచి నాకు దొరికిన రక్తం, మాంసం, బుద్ధి, బలం ఈ గడ్డ పుణ్యమే. నన్ను ఇంతవాన్ని చేసిన మాతృభూమి, కన్నతల్లికి మీ అందరి సాక్షిగా శిరస్సు వహించి నమస్కారం చేస్తున్నా' అన్నారు. 'నన్ను ప్రతిసారి విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఈ జన్మలో ఏమిచ్చినా తీర్చుకోలేనని మనవి చేస్తున్నా. ఈ సభలో నాతో కలిసి పని చేసిన మిత్రులు, సహచరులు వందలాది మంది ఉన్నారు. అనేక జ్ఞాపకాలు, ఎంతో మంది ఆత్మీయులు ఉన్నారు. కొండంరాజ్‌పల్లి మాదన్న ఎక్కడ ఉన్నడో.. మా నవాబ్ సాబ్ ఎక్కడ ఉన్నాడో. నాకు డిపాజిట్ కట్టే తోర్నాల చంద్రారెడ్డి బావ ఎక్కడ ఉన్నడో. ఇలా అనేక మంది అనేక మంది ప్రతి గ్రామంలో వంద, మూడు వందల పేర్లు పెట్టి పిలిచేంత అభిమానం కలిగిన గడ్డ సిద్దిపేట గడ్డ. ఆ నాడు అంత అద్భుతమైన పద్ధతిలో ఈ గడ్డను ముందుకు తీసుకెళ్లేందుకు చాలా తిప్పలు పడ్డాం. ఒక సందర్భంగా జ్ఞాపకం చేసుకుంటే.. దామోదర్‌రావు, ఎంపీకి రంగనాయక్ సాగర్ నుంచి హెలికాప్టర్ నుంచి చూపించాను. సిద్దిపేటలో మంచినీళ్ల కరువు వస్తే వార్డుకో ట్యాంకు పెట్టి.. మిత్రులను వెంటేసుకొని బయలుదేరాం. సాయంత్రం వరకు ప్రయత్నం చేసి వంద బోర్లు వేస్తే నీళ్లు రాలే. ఒక్కొక్కటి జ్ఞాపకం చేసుకుంటే బాధేస్తుంది. మంచినీళ్ల కోసం సిద్దిపేట పడ్డ తిప్పలు. లోయర్ మానేరు నుంచి నీళ్లు తెచ్చుకొని జలజాతర చేసుకున్నాం. ఈ రోజు మిషన్ భగరీథ తెలంగాణ మొత్తం అమలవుతుందంటే.. సిద్దిపేట మంచినీళ్ల పథకమే దానికి పునాది. ఇక్కడి అనుభవమే అక్కడిదాకా.. బ్రహ్మాండంగా పని చేసిందని అన్నారు. రైతు సోదరులను హెచ్చరిస్తున్నా. మూడు సంవత్సరాలు రాత్రింబవళ్లు కష్టపడి ధరణి పోర్టల్ తీసుకొచ్చాం. రైతుల భూములు క్షేమంగా ఉండాలి. కౌలుకు ఇచ్చినంత మాత్రాన ఇంకోకరి పరం కావొద్దు అని ధరణిని తీసుకొచ్చాం. రిజిస్ట్రేషన్లు పావుగంటలో అయిపోతున్నాయి. ధరణి వల్ల 98 శాతం మంది రైతులకు మేలు జరిగింది. కాంగ్రెస్ పార్టీ భుజం మీద గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉంది. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో విసిరేస్తారట. మళ్లీ వీఆర్‌వోలు, గిర్దావర్‌లు వాని భూమి వీనికి రాసి, వాని భూమి ఇంకోకరికి రాసి, మళ్లీ రైతులను కోర్టుల చుట్టు తిప్పే పరిస్థితి వస్తుంది. మీ మీద వీఆర్వో, గిర్దావర్, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, రెవెన్యూ సెక్రటరీ, సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేవారు. వీరిలో ఒకరికి కోపమొచ్చినా రైతు భూమి ఆగమయ్యేది. కానీ ఇవాళ ఆ అధికారం తీసేసి రైతులకే అధికారం ఇచ్చాం. మీ బొటన వేలి ప్రమేయం లేకుండా.. భూమి ఇతరులకు పోయే అవకాశం లేదు. మీ భూమి హక్కులు మీ బొటనవేలితోనే మారుతాయి. ఈ సిగ్గుమాలిన కాంగ్రెస్ మాటలు నమ్మకండి.. ఇవాళ ధరణి పుణ్యం వల్ల పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదం వచ్చి నెత్తిన పడుతది. మళ్లీ కథ మొదటికి వస్తది.. చాలా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. అనేక రంగాల్లో.. మనం నంబర్‌వన్‌గా ఉన్నాం అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# మాది చేతల ప్రభుత్వం అని నిరూపించాం

### మాది చేతల ప్రభుత్వం అని నిరూపించాం

### ఆచరణ సాధ్యం అయ్యే పథకాలతోనే మేనిఫెస్టో

### కాంగ్రెస్‌ను నమ్ముకుంటే అధోగతి తప్పదు

### చేనేత కార్మికులను ఆదుకున్న ఘనత మాది

### కెటిఆర్ ఎమ్మెల్యే కావడం ఇక్కడి వారి అదృష్టం

### సిరిసిల్ల ఎన్నికల ప్రచార సభలో కెసిఆర్ వెల్లడి

సిరిసిల్ల,అక్టోబర్17 : బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను అడ్డగోలుగా పెట్టలేదని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను నమ్మితే ఖతం అవుతామని హెచ్చరించారు. సమైక్య పాలనలో మొత్తం నాశనం అయిపోయింది. అప్పర్ మానేరు నుంచి సిరిసిల్ల వరకు సజీవ జలధారగా మారింది. సమైక్య పాలనలో అప్పర్ మానేరు అడుగంటింది. సిరిసిల్లతో నాకు ఎంతో అనుబంధం ఉందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. రేషన్‌కార్డుదారులు అందరికీ సన్న బియ్యం ఇస్తాం. ఓట్ల కోసం మేం అబద్ధాలు చెప్పలేదు. సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ధరణిని బంగాళాఖాతంలో వేస్తారు. కాంగ్రెస్ వస్తే రైతులు ఆగం అవుతారు. దిక్కుమాలిన కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు. దుర్మార్గులు పెట్టే పీకులాటకు రైతులు ప్రమాదంలో పడతారు. కాంగ్రెస్ నేతల మాటలు కైలాసం ఆటలో పాము మింగినట్టే ఉంటాయి. మంగళవారం నాడు సిరిసిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఃఖా ప్రజా ఆశీర్వాద సభ వేదిక మీద నుంచి ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.... 'ఇది చేతల ప్రభుత్వం.. చేనేతల ప్రభుత్వం. కలలో కూడా ఊహించనంత అభివృద్ధి జరిగింది. బతుకమ్మ చీరలను దుర్మార్గులు కాలబెడుతున్నారు. చేనేత కార్మికులను కాపాడేందుకే ఆ పథకాన్ని ప్రవేశపెట్టాం. అప్పట్లో చేనేతల ఆత్మహత్యలు చూసి కళ్ల నీళ్లు పెట్టుకున్నాం. చేనేత కార్మికులకు అండగా ఉంటాం. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం. వేసవిలో కూడా అప్పర్ మానేరు ఉరకలేస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలే కరెంట్ చాలని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను నేను వినలేదు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింల గొడవలు లేవు. ప్రతిపక్షాలు సోయి తప్పి దుర్మార్గం చేస్తున్నారు. అబద్ధాలతో, ఆపద మొక్కులతో వచ్చే వారిని నమ్మొద్దని కేసీఆర్ హితవు పలికారు. బతుకమ్మ చీరలను కాలుస్తున్న నేతలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అప్పుల పాలైన నేతన్నల కన్నీళ్లు తుడిచే గొప్ప పథకం అది అని కేసీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మీ ఎమ్మెల్యే కావడం మీరంతా అదృష్టవంతులు అని కేసీఆర్ పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యల విషయంలో నాపై పోరాటం చేసి వారికి కావాల్సిన అవసరాలు, మరమగ్గాలను ఆధునీకరించేందుకు డబ్బులతో ఇతర సదుపాయాలు తీసుకొచ్చారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల పరిస్థితి మార్చి.. ఇవాళ చల్లగా బతికే పరిస్థితి తీసుకొచ్చారు. సోలాపూర్ ఎలా ఉంటదో సిరిసిల్ల అలా కావాలి. మీకు ఒక్క మాట హామీ ఇస్తున్నా. మళ్లీ మనమే గెలవబోతున్నాం. చేనేత కార్మికుల అవసరాలు తీర్చడానికి నేను ప్రభుత్వం మీ వెంట ఉంటది.. అని హామీ ఇస్తున్నానని కేసీఆర్ తెలిపారు. కొంత మంది దుర్మార్గులు ఉంటారని ప్రతిపక్షాలను ఉద్దేశించి కేసీఆర్ మండిపడ్డారు. నీచాతీ నీచంగా, రాజకీయం చేసే చిల్లరగాళ్లు ఉంటారు. చేనేత కార్మికులు బతకాలి. మరమగ్గాలు నడవాలి. అవన్నీ జరగాలంటే వారికి పని పుట్టించాలి. ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకోవాలి. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలకు ప్రభుత్వం ఉచితంగా బట్టలు అందిస్తోంది. కనీసం కోటి కుటుంబాలకు నిరుపేదలకు బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చాం. ఆ పథకం ద్వారా రూ. 300 కోట్లతో ఇక్కడ పరిశ్రమకు పని దొరుకుతోంది. పేదలకు బట్టలు అందుతున్నాయి. కానీ కొంత మంది దుర్మార్గులు ఆ చీరలను తీసుకుపోయి కాలవెట్టి మాకు ఈ చీరలు ఇస్తారా..? ఆ చీరలు ఇస్తారా..? అని అంటున్నారు. నిన్ను ఎవరు కట్టుకోమన్నారు.. ఎవరైనా బతిమాలిడారా..? అని కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఇక్కడ ఉరి పెట్టుకుని అప్పులపాలైన చేనేత కార్మికుల కన్నీళ్లు తుడిచే గొప్ప మానవతా దృక్పథంతో చేపట్టిన పథకం అది.

# కళ్యాణలక్ష్మికి దీటుగా కాంగ్రెస్ పథకం

### లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా మార్పు

### కసరత్తు చేస్తున్న మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్ బాబు

హైదరాబాద్,అక్టోబర్17 : తెలంగాణాలో వచ్చే నెల నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ ఎన్నికల పోరులో గెలుపొందాలని ఒక పార్టీకి మించి మరొకపార్టీ పోటీపడుతున్నాయి. కర్ణాటకలో గెలుపొందిన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో గెలుపొం దాలని గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేప థ్యంలోనే కర్ణాటక ఫార్ములానే తెలంగా ణాలోనూ మహిళా ఓటర్లనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను రూపొందిం చను ంది. గతంలో కెసిఆర్ వధువులకు ఉప యోగకరంగా 'కల్యాణ లక్ష్మి' పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం పేరు మార్చి 'మహాలక్ష్మి' స్కీంగా కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో చేర్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ పథకం కింద వధువుకు 10 గ్రాముల బంగారం, అలాగే వధువు కుటుంబానికి లక్ష రూపాయల్ని అందజేసేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్ బాబు మంగళవారం తెలిపారు. అయితే ఈ సిఫార్సు నైల్ కాదని.. ఈ హామీ అమలుపై పిసిసి, ఎఐసిసి తీసుకున్న నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500, రూ.500లకే ఎల్‌పిజి సిలిండర్, మహిళలకు ఉచిత ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలనిచ్చింది.

# మునుగోడుపై సిపిఐ తలపట్లు

### కాంగ్రెస్ పొత్తులో మునుగోడు కావాల్సిందేనని పట్టు

### బెల్లంపల్లి, మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్ స్థానాలను కేటాయించాలని ఒత్తిడి

హైదరాబాద్-నీలగిరివార్త(అక్టోబర్17) :మునుగోడు సీటు సీపీఐ రాష్ట్ర ముఖ్య నేతల మధ్య విభేదాలకు దారితీసింది. ఈ విభేదాలు సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో తీవ్ర చర్చ జరిగి తారస్థాయికి చేరాయి. ఈ సమావే శంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి పల్లా వెంకట్‌రెడ్డి మధ్య మా టామాట పెరిగినట్టు సమాచారం. కొత్తగూడెం సీటు కోసమే కూనంనేని తాపత్ర యపడుతున్నారని, కాంగ్రెస్ పొత్తులో మును గోడు సీటు కచ్చితంగా ఉండాల్సిందేనని పల్లా వెంకట్‌రెడ్డి గట్టిగా డిమాండ్ చేసినట్టు తెలిసింది. సీపీఐ కోరినట్టు బెల్లంపల్లి, మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్ స్థానాలను కేటాయించాలని ఆ పార్టీ నేతలు పట్టుపడుతున్నారు. ఈ జాబితాలో చెన్నూరు లేకపోయినా కేటాయించడంపై వారు అగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు సీటు కేటాయించాల్సిం దేనని నల్లగొండ జిల్లా నేతలు పట్టుబడుతున్నారు.ఐదు స్థానాలు కేటాయించాల్సిందేనని, లేదంటే ఇతర వామపక్షాలతో కలిసి పార్టీకి బలమున్న చోట్ల పోటీ చేయాలని సీపీఐ కార్యదర్శివర్గం నిర్ణయించింది. ఈ విషయంపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. పొత్తులో భాగంగా సీపీఎం భద్రాచలం, పాలేరు, మిర్యాల గూడ స్థానాలను కోరుతు న్నది. కాంగ్రెస్ తన మొదటి జాబితాలోనే భద్రాచలం స్థానాన్ని సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు ఖరారు చేసింది.

# లేని అమరావతికన్నా.... ఉన్న విశాఖ బెటరే !

ఆంధ్రప్రదేశ్ రాజధాని సమస్యకు ఇక పరిష్కారం దక్కబోతున్నట్లుగానే భావించాలి. విభజన జరిగి పదేళ్లు కావస్తున్నా..రాజధాని అన్నది లేకుండా కాలయాపన చేశారు. విజన్ ఉన్న నేత అని చెప్పుకునే చంద్రబాబు అమరావతి పేరుతో భూముల సేకరణ, డిజైన్లతో ఐదేళ్లు కాలం గడిపారు. తరవాత వచ్చిన సిఎం జగన్ మూడు రాజధానులు అంటూ కాలయాపన చేశారు. నిజానికి విశాఖపట్టణం అన్ని విధాలా రాజధానికి అనువైన ప్రాంతం. ఎందుకంటే ఇక్కడ పోర్టు, విశాలమైన సముద్రతీరం ఉండడం కలసి వచ్చే సానుకూల అంశం. సముద్ర తీరప్రాంతాల్లో రాజధానిగా ఉన్న చెన్నై, ముంబై, తిరువనంతపురంలు ఎంతగానో అభివృద్ధి చెందాయి. చెన్నై,ముంబై వంటి నగరాలు ఆ రాష్ట్రానికి సెంటర్లో లేవు. అంతెందుకు అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి కూడా సముద్రతీరంలో అన్ని ప్రాంతాలకు దూరంగా ఉంటుంది. పట్టణ వాతావరణం, పరిస్థితులు అనువుగా ఉండబట్టే విశాఖ ఎప్పుడో అభివృద్ధిలో ముందున్నది. దీనికితోడు విశాఖ ఎప్పుడో అభివృద్ధి చెందింది. గత పదేళ్లలో ఈ విషయం గుర్తించడంలో అంతా విఫలం అయ్యారు. ఏదో కారణంతో ఇప్పుడు సిఎం జగన్ విశాఖను ఎంచుకోవడం ఓ సరైన నిర్ణయంగా అంగీకరించాలి. పదేళ్ల కాలం వృధా అయిన వేళ ఇప్పటికైనా ఆంధ్రులకు ఓ రాజధాని ఉందన్న విషయం ప్రపంచానికి తెలియచేయాలి. త్వరగా విశాఖను రాజధానిగా చేసి ముందుకు సాగితే మంచిది. దివంగత రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమం సాగుతున్న క్రమంలో పెట్టుబడులు పెట్టేవారిని వైజాగ్‌లో పెట్టాలని ప్రోత్సహించేవారని ప్రచారం జరిగింది. ఆయన ముందుచూపుతోనే ఈ పని చేశారని ఇప్పుడు అనుకోవాలి. తాజాగా ఇప్పుడు ఈ ఏడాది డిసెంబరులోగా విశాఖకు షిఫ్ట్ అవుతానంటూ సిఎం జగన్ ప్రకటించారు. ఇదో రకంగా నాన్చుడు వ్యవహారంగా చేయకుండా ముందకు సాగితే మంచిది. మా అధికారులు వారి కార్యాలయాలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లలో నిమగమయ్యారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. విశాఖపట్నం ఐటి హిల్స్‌లో నిర్మితమైన ఇన్ఫోసిస్ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించిన సందర్భంగా జరిగిన సభలో చేసిన ప్రకటనతో ఇక వైజాగ్‌కు రాజధాని యోగం పట్టనుంది. వేలకోట్లు ఖర్చుచేసి రాజధానిని నిర్మించే ప్రయత్నం బదులు ఉన్న సిటీని నమ్ముకుని ఉంటే ఎపి ఎప్పుడో బాగుపడేది. చంద్రబాబు చేసిన పొరపాటు ఇదే. ఆయన అప్పుడే విజయవాడనో లేక విశ్వాఖనో రాజధానిగా ఎంచుకుని ముందుకు సాగివుంటే ప్రజలకు ఈ యాతన తప్పేది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నరు తరహాలో ఐటి రంగంలో విశాఖకు అన్ని అర్హతలూ, సామర్థ్యం ఉన్నాయి. సిఎం జగన్ కూడా ఇదే ప్రకటించారు. రాష్ట్ర విభజన తర్వాత గత ప్రభుత్వం ఐటి సేవలకు ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శలు ఉన్నాయి. విశాఖలో ఐటి విస్తరణకు గల అవకాశాలను ఎందుకనో చంద్రబాబు కూడా పట్టించు కోలేదు. ఆయన ఆలోచన అంతా అమరావతి భూముల చుట్టే తిరిగింది. గతంలో అన్ని ఐటి సంస్థలనూ హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేశారు. విశాఖలో ఇప్పటికే ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నాయి. ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు, మెడికల్, డిగ్రీ కాలేజీలతో ఎడ్యుకేషన్ హబ్‌గా విశాఖ అభివృద్ధిలో ముందుంది. అయినా చంద్రబాబు ఏనాడూ విశాఖ గురించి మాట్లాడలేదు. తెలంగాణతో పోల్చుకుంటే ఎపిలో అభివృద్ధి జరక్క పోవడానికి విజన్ లేదనే చెప్పాలి. చంద్రబాబు తన ఐదేళ్ల కాలాన్ని అమరావతి పేరుతో వృధా చేశారు. మూడు రాజధానుల పేరుతో జగన్ కూడా నాలుగున్నరేళ్లు కాలయాపన చేశారు. ఇలా చేయకపోయివుంటే ఎపి పరిస్థితి మరోలా ఉండేది. పోలవరం ప్రాజెక్ట్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. నిజానికి ఎపిలో ఉన్న సహజ వనరులు, తీర ప్రాంతాలు తెలంగాణలో లేవు. జగన్ సిఎం అయ్యాక అమరావతి సాధ్యం కాదని గుర్తించారు. అదే విషయాన్ని పదేపదే ప్రకటించారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు చంద్రబాబు ఏది అదే నిజం అంటూ అమరావతికి కొమ్ము కాశారు. దీంతో విశాఖ ప్రాధాన్యం కోల్పోయిందని చెప్పాలి. ఆలస్యం అయినా సిఎం జగన్ ఇక్కడి ప్రాధాన్యం గుర్తించారు. విశాఖను రాజధానిని చేసే క్రమంలో అడ్డంకులు ఉన్నాయి. కోర్టుల్లో కేసులు ఉన్నాయి. అవన్నీ తేలాలి. అప్పటి వరకు ఏదో ఓ కారణంతో అక్కడికి షిఫ్ట్ కావాలని నిర్ణయించుకున్నారు. దసరా న ఆటికి విశాఖ నుంచే పాలన సాగించాలని ధృఢచిత్తంతో చేస్తున్న ప్రయత్నాలను స్వాగతించాలి. ఏటా ఇక్కడి నుంచి 12 వేల నుంచి 15 వేల మంది ఇంజనీర్లు బయటకొస్తు న్నారు. ఐఐఎం, నేషనల్ లా యూనివర్సిటీ వంటి సంస్థలూ, ఐఐసి ఇక్కడే ఉన్నాయి.. సుమారు 20 వేల నేవల్ అధికారుల కుటుంబాలతో ఈస్టర్న్ నేవల్ కమాండ్, ప్రభుత్వ రంగ సంస్థలూ ఉన్నాయి. ప్రతిష్టాత్మక వైజాగ్ పోర్టు, గంగవరం పోర్టు ఇక్కడే ఉన్నాయి. కొత్తగా శ్రీకాకుళం జిల్లాలో పోర్టు రాబోతుంది. రెండేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుంది. ఇవన్నీ బేరీజు వేసుకున్న తరవాతనే రెడీమేడ్ సిటీగా ఉన్న విశాఖకు రాజధానిని మార్చాలన్న నిర్ణయానికి రావడం అభినందించాలి. ఇకపోతే ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ ఇప్పుడు అడుగు పెట్టింది. మరిన్ని కంపెనీలు ఇదే బాటలో విశాఖ ఐటి జాబితాలో చేరనున్నాయి. రెండేళ్లలో అదానీ డేటా సెంటర్ కూడా అందుబాటులోకి రానుందని సిఎం జగన్ ప్రకటించారు. క్లౌడ్ కంప్యూటరింగ్‌తోపాటు ఇంటర్నెట్ కేబుల్ మనకు సింగపూర్ నుంచి ప్రత్యేకంగా వస్తుందన్నారు. ఇవన్నీ ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆలస్య మైనా ఇక కొత్త రాజధాని నిర్మాణం అంటూ కాలయాపన చేయకుండా ఉన్న విశాఖపట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడం ఉత్తమం. సముద్రతీరం ప్రాంత పట్టణం కావడంతో విశాఖ మరింత శరవేగంగా అభివృద్ధి చెందగలదు. ఆలస్యం అయినా అడుగు వేయడం మంచిది. కొత్త నగరం నిర్మించు కునే బదులు ఉన్నదాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ధృఢచిత్తం మంచిదే.

# సిద్ధి పొందిన విద్యా తాపసి ముద్దు

## అక్టోబర్ 18...ముద్దు రామకృష్ణయ్య జయంతి


(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఉన్నత ప్రమాణాలు గల విద్యా వేత్తగా, సమున్నత ఆశయాలు గల ఉత్కృష్ట వ్యక్తిగా, విద్యా రంగానికి సక్రమ దిశా నిర్దేశం చేసేందుకు, నిరంతరం శ్రమించి, జీవితాన్ని విద్యారంగ అభి వృద్ధికి అంకితం చేసి, లక్ష్య సాధనలో సిద్ధి పొంది, వినూత్న కార్యక్రమాల సృష్టికర్తగా, పేరెన్నిక గన్న బహుముఖ ప్రజ్ఞాశాలి ముద్దు రామ కృష్ణయ్య. అవిభక్త కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన వెలసి, నిరంతర వేద ఘోషతో, యజ్ఞ యాగాది హెూమ దూమాధులతో, సనాతన సంప్రదాయాలకు అనాదిగా నిలయమైన, మంథని గ్రామం లో, 1907 అక్టోబర్ 18న సాంప్రదాయ పేద కుటుంబాన, ఆయన జన్మించారు. సనాతన ఆచారాలను కాదని, మహా సముద్రాలు దాటి, ఖండాంత రాలలో తిరిగి, వేలాది మందికి క్రమశిక్షణాయుత, బాధ్యత పూర్ణమైన విద్య గురించి, పూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి, పూజ్య "పితాజీ" గా శిష్యకోటికి హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహామనిషి రామ కృష్ణయ్య. ఆంగ్ల విద్యను నేర్చు కోవడమే గొప్పనైన ఆ రోజుల్లో, జ్ఞాన సముపార్జన ధ్యేయంగా, కటిక దారిద్ర్యాన్ని మరిచి, ఉజ్వల విద్యారంగ భవిష్యత్తు కోసం పరితపించి, ఎన్నో బాలా రిష్టాలను ఎదుర్కొని, ఇంగ్లాండ్ వెళ్లి విద్యాభ్యాసం కోసం



ఒక హెూటల్ నౌకరుగా, చౌకీదారుగా పనిచేసిన కృషీవలుడు ఆయన. అనంతర కాలంలో తన ప్రతిభకు మెరుగులు దిద్దుకుని, పర భాష పై పట్టు సాధించి, ప్రతిష్ఠాత్మక "బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్" (బి. బి. సి) లో, న్యూస్ రీడర్ గా పని చేసిన ప్రతిభాశాలి. సిలోన్, బర్మా, ఇండోనేషియా, ఫిలి ఫ్ఫైన్స్, అమెరికాలోని పలు రాష్ట్రాలు, ఫ్రాన్స్, ఇటలీ, ఈజిప్ట్, అరేబియా, రష్యా" లాంటి దేశాలు పర్యటించి అక్కడి విద్యను, సంస్కృతి సభ్యతలను, సాంప్రదాయా లను, క్షుణ్ణంగా పరిశీలించి, అనుభవాలను జ్ఞాపకాలను మదిలో నింపుకున్న విజ్ఞాన ఖని ఆయన. అనంతర కాలంలో భారతదేశానికి తిరిగి వచ్చి విజయవాడ "ఆల్ ఇండియా రేడియో"లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసి తన లక్ష్యం గమ్యం అది కాదని భావించి విద్యా రంగాన్ని సమూలంగా మార్చాలని ఎంచి, ఆ రంగానికి సేవ చేయ కృత నిశ్చయుడు అయినారాయన. స్వీయ అభ్యర్థనపై రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశానుసారం, నిజామాబాద్ జిల్లా విద్యాధికారిగా, తర్వాత వరంగల్ బీ.ఈ. డీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా, పనిచేసి, రాష్ట్రంలో బహుళార్థ సాధక పాఠశాలల ప్రారంభించు, నూతన పథకం నేపథ్యంలో, నేటి జగిత్యాల జిల్లా కేంద్రంలో "మల్టీపర్పస్" (బహుళార్థసాధక ఉన్నత పాఠశాలల) ప్రిన్సిపల్ గా తానే స్వయంగా, కోరుకుని, 1958 – 59 విద్యా సంవత్సరంలో నియుక్తులు అయినారు. "ఓల్డ్ హై స్కూల్" గా నేడు చిర పరిచితమైన జగిత్యాల బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలో ఆ రోజులలో "వందమంది ప్రజ్ఞా వంతులైన ఉపాధ్యాయ బృందానికి" మార్గ నిర్దేశం, "రెండు వేల మంది విద్యార్థులకు" విద్యా బోధన గరపడానికి అంకితభావంతో, చిత్తశుద్ధితో, సమయ పాల నతో, సాధికారత యుక్త, క్రణ శిక్షణతో పని చేశారంటే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. అరుదైన వ్యక్తిత్వం, హాస్య భరిత ప్రసంగం, నిస్వార్థం, మానవత్వం, సౌమ్య సామాన్య జీవితం, నిరాడం బరం, మూర్తీభావించిన ముద్దుగారే ఆయన ఆదర్శ జీవితం, ఎన్నో జీవితాలను ప్రభావితం చేసి, బంగారు బాటలో పయనింప చేసింది. 26 – 6 – 1965 వరకు పదవీ విరమణ చేసే సమయం వరకు, వందలాది మంది విద్యార్థులను తీర్చి దిద్ది, వారి అభిమానానికి పాత్రుడై, ప్రేమాభిమానాలతో "పితాజీ" అని పిలిపించుకున్న ముద్దు రామకృష్ణయ్య, విద్యా బోధనతో పాటు పాఠశాల రూపురేఖలను మార్చి, "ఈత కొలను" నిర్మించి, అన్ని "తరగతి గదులలో", ఆనాడే "స్పీకర్ లను" అమర్చి, పెద్ద కంట్రోల్ పెట్టెలను తన గదిలో అమర్చి, అక్కడి నుండే అంటే తన చాంబర్ నుండి, "నేరుగా ప్రత్యేక విద్యార్థితో మాట్లాడే", ఆధునిక సాంకేతిక పోకడలు ఆనాడే ప్రవేశ పెట్టి ఆచరించిన, పితాజీ అమూల్య సేవలకు గుర్తింపుగా, జ్ఞాపకంగా, కృతజ్ఞతా పూర్వకంగా, రామకృష్ణయ్య "శత జయంతి వేడుకలను" ఘనంగా నిర్వహించారు. అదే స్ఫూర్తితో రామ కృష్ణయ్య శిష్యుడైన, గత జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం విగ్రహ దాతగా, జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ లో 2010 వ సంవత్స రం సెప్టెంబర్ 7వ తేదీ మంగళ వారం "పితాజీ" "విగ్రహ విష్కరణ" గావించారు. రామకృష్ణయ్య ప్రియ శిష్యుడైన సూరజ్ శివ శంకర్ నిర్వహ ణలో, నాటి మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అధ్యక్షతన, జిల్లాకు చెందిన ఉన్నత విద్యాశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విగ్రహ ఆవిష్కర్తగా, జగిత్యాల ఎమ్మెల్యే ఎలగందుల రమణ, మాజీ మంత్రి తాడిపర్తి జీవన్ రెడ్డి, నాటి జగిత్యాల ఆర్. డి. ఓ అమయ్ కుమార్, కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్వర్ రాజు అదిగా ప్రముఖులు కార్యక్రమంలో భాగస్వాములై రామ కృష్ణయ్యకు ఘన నివాళులు అర్పించారు. ముద్దు జీవిత చరిత్రను ప్రభుత్వం గుర్తించి, 8వ తరగతి పాఠ్య పుస్తకంలో చోటు కల్పించి, అరుదైన గౌరవం కల్పించారు. రామ కృష్ణయ్య 114వ జయంతి సందర్భంగా సోమవారం పలువురి ఘనంగా నివాళులు అర్పించారు. శివ గాయత్రి ఆశ్రమంలో వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ముద్దు రామకృష్ణయ్య ట్రస్టు అధ్యక్షులు సూరజ్ శివశంకర్, ఉపాధ్యక్షులు ఎలిమెలి సత్తయ్య, కాలగిరి బాపురెడ్డి, కప్పుల చంద్రమౌళి పడకంటి ఆనందం, పూటూరి నీలకంఠం, పూటూరి గౌరీ శంకర్, కారంగుల లక్ష్మణ్, సునిత తదితరులు పాల్గొన్నారు. అలాగే మంథని నియోజక వర్గ కేంద్రంలో 2013 జనవరి 25నాడు శ్రీ సీతారామసేవాసదన్ ఆధ్వర్యంలోమంథని తమ్మిచెరువు కట్టలోని మంత్రపురి దర్శన్‌వద్ద ముద్దు రామకృష్ణయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంథని శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టునారాయణ గురూజీ సభాధ్యక్షతన, నాటి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విగ్రహావిష్కరణ గావించిన కార్యక్రమంలో నాటి నమస్తే తెలంగాణ పేపర్ సీఎండి సీఎల్ రాజం విశిష్ట అతిథిగా హాజరు కాగా, సదన్ అధ్యక్షుడు సువర్ణ లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షుడు అష్టావధాని గంగాధర్, రామకృష్ణయ్య కుమార్తె పంగునూరి ప్రమీల, మను మడు, మనుమరాలు రామేశ్, అరుణ, విశేష అతిథులు రాంపెల్లి కిష్టయ్య, ప్రమోద్, గౌరవ అతిథులు సువర్ణ చంటయ్య, మాదాడి ప్రభాకర్ రె డ్డి, పనకంటి చంద్రశేఖర్, మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, వొడ్నాల శ్రీనివాస్, గిరి నాగభూషణం, ఎంపీ నర్సింహాడ్డి, సూరజ్ శివశంకర్, ఎక్కటి అనంతడ్డి, సదన్ సభ్యులు అవధానుల మురళీ ధర్, దుద్దిళ్ల గణపతి, మార్వాక ప్రసాద్, టక్కెగారి కిట్టన్న, రామకృష్ణయ్య కుటుంబ సభ్యులు, సన్ని హితులు, జగిత్యాల శిష్య బృందం, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# ఔషధాలు కొలువైన పూలవనం బతుకమ్మ



పెత్రమాస మొదలుకొని తొమ్మిది రోజులు ఊరువాడలన్నీ పూలజాతరలే. పడుతులంతా బంగారు బొమ్మలే. చప్పట్ల దరువులతో కోలాటాల కోలాహంతో దుర్గాదేవి పూజలతో అంతా ఆధ్యాతిక ఆనందపరిమళమే. ఎందుకంటే.. మన తెలంగాణ సంస్కృతి కి పట్టం కట్టిన బతుకమ్మ పూలవనమై దరిచేరుతుంది కదా! ఆడబిడ్డగా...సౌభాగ్యదేవతగా...వరాలిచ్చే గౌరమ్మగా పూలతేరుపై ఊరేగుతుంది కదా! ఉత్సవమై మదిని పులకింపజేస్తుంది కదా!వెదురు సిబ్బిలో సోర లేదా బీరాకులను పరిచి వివిధరకాల పూలను ఒక్కో వలయంగా పేర్చి శిఖరభాగంలో పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి త్రికోణాకారంలో బతుకమ్మను తయారుచేస్తారు. బతుకమ్మ పేర్చడానికి ఉపయోగించే ప్రతి పువ్వులో , ఆ పూలమొక్కలో ఏదో ఒక భాగంలో ఔషధగుణాలు ఉంటాయి. పూలను,ఆకులు తెంపేటప్పుడు ఆ ఔషధాలు మనలో చేరి మనకు అందాన్ని,ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. బతుకమ్మను పేర్చే పూలలోని ప్రత్యేకత ఏమిటో తెలుసుకుందాం.బతుకమ్మ పేర్చడానికి ఉపయోగించే పువ్వులు, తంగేడు పూలు ఇవి బంగారు రంగులో ఉండి నేలకు పసుపురాసినట్టుగా చూడముచ్చటగా ఉంటాయి. ఇవి ఎక్కువగా అడవిప్రాంతంలో లభిస్తాయి. ప్రస్తుతం ఇవి ఊర్లలో ఖాళీజాగలో కూడా పెరుగుతున్నాయి. ఇవి బతుకమ్మలో మొదటి(క్రింది) వరసులో ఉండి ప్రధానపాత్ర పోషిస్తాయి. ఇది మన రాష్ట్ర పుష్పం. తంగేడులో ఎన్నో ఔషధగుణాలున్నాయి. పూలతో "టీ" చేసుకొని తాగితే నెలసరి సక్రమంగా వస్తుంది. పూలను ఆరబెట్టి ఉసిరి,పసుపు సమభాగాల్లో కలిపి తీసుకుంటే "చక్కెరవ్యాధి" తగ్గుతుంది. కషాయం చేసుకొని తాగితే శరీరానికి చల్లదనం. అలాగే మలబద్ధకం,మూత్రనాళ సమస్యలు నివారింపబడతాయి. వాసనలేని పువ్వైనా ఆరోగ్యదాయకం. గునుగు పూలు ఇవి పొలాల గట్లపైన గుంపులుగా పెరుగుతాయి. తెలుపురంగులో ఉండి భువిపై వెన్నెల విరిసినట్టుగా తళతళలాడుతాయి. వీటిలో యాంటి బ్యాక్టీయల్,యాంటి ఇన్ఫమేటరీ,యాంటి బయాటిక్స్ గుణాలు ఉంటాయి. మధుమేహం, చర్మవ్యాధుల నివారణకు ఉపయోగపడతాయి. గాయాలను నయం చేస్తాయి. అతిసార వ్యాధిని నివారిస్తాయి. ఆకులతో కూరచేసుకొని తింటే నార్మల్ డెలివరీ అయ్యే అవకాశాలు మెరుగు.గింజల ద్వారా యూరినరీ ఇన్ఫెక్షన్ లు తగ్గుతాయి.బంతిపూలు బంతులు పసుపు,ఎరుపు రంగుల్లో పూస్తాయి.ఇవి పొలాల గట్లపైన,ఇంటి పెరట్లోనూ పెరుగుతాయి. ఇవి చర్మవ్యాధుల నివారణకు,శరీర ఉష్ణోగ్రత ను తగ్గించడానికి ఉపయోగపడుతాయి.రక్తప్రసరణ మెరుగుపడడానికి వాడే ఔషధాలతయారీలో వీటిని వాడుతారు. పొగడ బంతిపూలు ఇవి ఎరవు,గులాల్ రంగుల్లో ఉంటాయి. ఇవి లుకేమియా క్యాన్సర్ ను తగ్గించడానికి ఉపయోగపడుతాయి. ఈ మొక్క ఆకులు మరియు విత్తనాలు మూత్ర మరియు ప్రొస్టేట్ క్యాన్సర్ లను తగ్గిస్తాయి. ఈ మొక్కలో ఉండే "ఫ్రీ రాడికల్స్" చర్మాన్ని అతినీల లోహిత కిరణాలనుండి రక్షిస్తాయి. దగ్గు,జలుబు వైరస్ లను నిర్మూలిస్తాయి. చామంతి పూలు ఇవి అనేక రంగుల్లో లభిస్తాయి. చూడటానికి అందంగా కనిపిస్తాయి. చర్మసంబంధ వ్యాధుల నివారణకు ఉపయోగ పడుతాయి. గడ్డి చామంతి పూలు యాంటి వైరల్,యాంటి యాక్సిడెంట్స్,యాంటి బయాటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి.గాయాలను మాన్పుతాయి.శిరోజాల పటుత్వానికి, నిగారింపుకు,పోషణకు ఉపయోగపడతాయి. మందార పువ్వులను, ఆకులను పొడిచేసి నూనెలో వేసి వేడి చేసి తలకు రాసుకుంటే వెంట్రుకలు నల్లగా,ధృడంగా తయారవుతాయి. సౌందర్య ఉత్పత్తులలో ఎక్కువగా ఉపయోగిస్తారు. సీత జడపూలు ఎరుపు,పసుపు రంగుల్లో లభిస్తాయి. నారలు,రంగుల తయారీకి ఉపయోగిస్తారు. గుమ్మడిపూలు పసుపు రంగులో ఉంటాయి. వీటిలో "ఎ", " సి" విటమిన్లు ఉంటాయి. కాళ్లనొప్పులను తగ్గిస్తాయి. ప్రొస్టేట్ గ్రంధి కి హానికలగకుండా కాపాడుతాయి. చర్మం పొడిబారకుండా తేమగా,మృదువుగా ఉండటానికి సహకరిస్తాయి. కాయలు శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. కట్లపూలు ఇవి ఎక్కువగా చెరువుల ఒడ్డున కనిపిస్తాయి. ముదురు నీలం రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి.డయాబెటిస్, క్యాన్సర్ వ్యాధుల నివారణకు ఉపయోగపడుతాయి.తామర పూలు ఇది మన జాతీయపుష్పం. లేత గులాబీరంగులో ఉంటుంది. ఇది చెరువుల్లో కొలనుల్లో పెరుగుతుంది. నీటిపై మెత్తటి తివాచీ పరిచినట్లుగా ఉంటాయి. తామర సుగంధ ద్రవ్యాల తయారీలో ఉపయోగపడుతుంది.తామర తైలం మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. స్కిన్ అలర్జీని తగ్గించి , కాలేయాన్ని,మెదడును కాపాడుతుంది. తామరపూవు, కలువపూవు, కుంకుమపువ్వు కలిపి ముఖానికి రాస్తే చర్మం కాంతివంతమవుతుంది. ఇవే కాకుండా మల్లె,పొన్న,కనకాంబరం,గులాబీ,టేకు,పాల సముద్రం పూలతో కూడా బతుకమ్మను పేరుస్తాము.ఇలా... సీజనల్ పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చడం మన ఆనవాయితీ. బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు పూలు,ఆకులలోని ఔషధగుణాల వల్ల నీటిలోని సూక్ష్మజీవుల నశించి నీరు పరిశుభ్రమవుతుంది. జలచరాలు రక్షించబడుతాయి. మనకు ఇన్ని రకాలుగా ఉపయోగపడుతున్న పూవులను భక్తిశ్రద్ధలతో పూజించే అరుదైన పండుగే బతుకమ్మపండుగ. ఆరోగ్యదాయకమైన బతుకమ్మ పండుగలో మనం భాగస్వామ్యులమవుదాం.మన సంస్కృతి సంప్రదాయాల వెనక ఉన్న శాస్త్రీయ విలువలను భావితరాలకు తెలియజేసి సాంస్కృతిక విలువలను ఇనుమడింపజేద్దాం.

**అయిత అనిత, కవయిత్రి,**
**జగిత్యాల, 89853 48424**

# శరన్నవరాత్రుల విశిష్టత

## రోజుకో అలంకారంలో అమ్మవారికి పూజలు

విజయవాడ,అక్టోబర్17 : మార్కండేయ మహర్షి అమ్మవారిని ఎలా ఆరాధించాలి అని అడగడంతో బ్రహ్మ ఇలా వివరించాడట. ప్రథమం శైలపుత్రిణి, ద్వితీయం బ్రహ్మచారిణి తృతీయం చంద్రఘంటేతి, కూష్మాంతేతి చతుర్థామ్॥పంచమం స్కంధమాతేతి షష్ఠమం కాత్యాయనీతిచ సప్తమం కాళరాత్రంచ, మహాగౌరేతి చాష్టమం నవమం సిద్ధితి ప్రోక్త, నవదుర్గ ప్రకీర్తిత॥ శరన్నవరాత్రుల్లో అమ్మవారిని రోజుకో విధంగా పూజించడం ఆనవాయితీ.రోజుకో అవతారం, రోజుకో ప్రసాదం, రోజుకో రంగు చీరలతో పూజలు చేయడం అవసరం. దీన్ని ద్వార సకల దోషాలు పోతాయని పండితులు చెబుతారు. దేవీ నవరాత్రులు సంవత్సరంలో చాలాసార్లు జరుగుతాయి..కానీ శరదృతువులో వచ్చే నవరాత్రులు శ్రేష్టమైనవి ఎందుకంటే...::దేవతలకు ఒక రోజు ? మానవులకు ఒక సంవత్సరం.. ఒక సంవత్సరం లో దేవతలకు ఉత్తరాయణం పగలు అయితే దక్షిణాయణం రాత్రి అవుతుంది..రోజు లో ప్రతి మూడు గంటలకు ఒక ఝాముగా పరిగణిస్తాం ఇందులో వేకువ ఝాము అత్యంత విశిష్టమయినది అందుకే ఆ కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటాము.. ఈ బ్రహ్మ ముహూర్తంలో తలపెట్టిన పనులేవైనా దిగ్విజయంగా పూర్తి అవుతాయి...అలాగే మన ఒక సంవత్సరకాలం దేవతలకు ఒక రోజు అనుకున్నాం కదా ..శరదృతువు దేవతలకు వేకువఝాములాంటిది... రోజులో వేకువ ఝాము ఎంత శ్రేష్టమో సంవత్సరంలో ఈ శరదృతువు అంత శ్రేష్టం.. శరదృతువులో వచ్చే ఈ పండుగ మరియు .. ఈ దసరా నవరాత్రులలో అమ్మవారిని సేవించడం అత్యుత్తమం... శరదృతువులో వస్తుంది కాబట్టి 'శరన్నవరాత్రులు' అంటారు. ఈ ఋతువులో వర్షాకాలం ముగిసి చలికాలం మొదలవుతుంది. ఈ సమయంలో వాతావరణంలో కలిగే మార్పులు అనేక రోగాలకు కారణమవుతాయి. అందుకే ఈ అశ్వయుజ శుద్ధ పాడ్యమినుండి నవమి వరకు శక్తి ఆరాధన పేరుతో ప్రజలంతా శుచిగా, శుభ్రంగా ఉండి ఎలాంటి రోగాల దరిజేరవన్నది ఈ నవరాత్రి వేడుకల వెనుక ఉన్న చరిత్ర.

# సిద్దిపేట నేడు మూడు పంటలు

- రంగనాయకసాగర్‌తో కాళేశ్వరం జలాలు చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములతో
- పండుగలా పంటల సాగు
- రంగనాయకసాగర్ టూరిజం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.125 కోట్లు కేటాయింపు
- ఇంటర్నేషనల్ టూరిజం డెస్టినేషన్ సెంటర్‌గా మార్చడానికి మంత్రి హరీశ్‌రావు కృషి

సిద్ధిపేట,అక్టోబర్17 : ఒక్క పంట పండించడానికే ఆపసోపాలు పడ్డ సిద్ధిపేట నేడు మూడు పంటలు పండిస్తున్నది. రంగనాయకసాగర్‌తో కాళేశ్వరం జలాలు చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములను నింపడంతో పంటల సాగు పండుగగా మారింది. 2014 సంవత్సరానికి ముందు సిద్ధిపేట నియోజకవర్గవ్యాప్తంగా 19 వేల ఎకరాల్లో సాగైన వరి పంట.. నేడు 90 వేల ఎకరాలకు చేరింది. సిద్ధిపేట శివారులో నిర్మించిన రంగనాయకసాగర్ రిజర్వాయర్‌తో ఈ ప్రాంతంలోని బీడుభూములన్నీ పచ్చని మాగాణాలయ్యాయి. ఈ రిజర్వాయర్‌తో వ్యవసాయంతోపాటు పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతున్నది. రంగనాయకసాగర్ టూరిజం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.125 కోట్లు కేటాయించింది. ఇంటర్నేషనల్ టూరిజం డెస్టినేషన్ సెంటర్‌గా మార్చడానికి మంత్రి హరీశ్‌రావు కృషి చేస్తున్నారు. సిద్ధిపేటను జిల్లాకేంద్రం చేయాలని 1984లో నాటి సీఎం ఎన్టీఆర్‌కు చేసిన వినతి బుట్టదాఖలు కాగా, స్వరాష్ట్రంలో 2016 అక్టోబర్ 16న జిల్లా సాకారమైంది. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రానికి కావాల్సిన అన్ని వనరులు సమకూరాయి. నూతన సమీకృత కలెక్టరేట్ భవనంతోపాటు ప్రధాన శాఖల కార్యాలయ నూతన భవనాల్లోనే పాలన సాగుతున్నది. ఇటీవలనే రైలు సిద్ధిపేట వరకు ప్రారంభమైంది.

రోజుకు నాలుగు ట్రిప్‌లు సిద్ధిపేట– సికింద్రాబాద్ మధ్యన నడుస్తున్నది. సిద్ధిపేట హెల్త్ హబ్‌గా మారుతున్నది. 2018లో కేవలం 150 మందితో ప్రారంభమైన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నేడు 875 మంది చదువుతున్నారు. 13 పీజీ కోర్సుల్లో 61 మంది మెడిసిన్ పీజీ చేస్తున్నారు. బీఎస్సీ పారామెడికల్ సైన్స్ కోర్సు సైతం అందుబాటులో ఉన్నది. 150 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు సిద్ధిపేట ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఇంటర్న్‌షిప్ చేస్తూ రోగులకు 24/7 సేవలందిస్తున్నారు. రూ.60 కోట్లతో సకల హంగులతో ఏర్పాటైన ఐటీ టవర్‌లో జిల్లా యువతీ యువకులు 450 మంది విధులు నిర్వహిస్తున్నారు.

సిద్ధిపేటలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల సముదాయం కేసీఆర్ నగర్ జిల్లాకే తలమానికంగా నిలిచింది. నర్సపురం వద్ద ఒకే చోట 45 ఎకరాల విస్తీర్ణంలో 2,460 ఇండ్లను జీ+2 పద్ధతిలో నిర్మించారు. ఒక్కో బ్లాక్‌లో 12, మొత్తం 250 బ్లాక్‌లు ఒకే చోట కట్టించి కష్ట జీవులు ఇచ్చారు.

సీఎం కేసీఆర్ సార్ మా దేవుడంటూ వారి ఇంటిలో ఫొటో పెట్టుకొని పూజిస్తున్నారు. హైదరాబాద్ గేటెడ్ కమ్యూనిటీ తరహాలో సకల సౌకర్యాలు కల్పించారు. ఇలా సిద్ధిపేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచాయి.

# కెసిఆర్ గారడి మాటలు జనగామ ప్రజలు నమ్మరు

## మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** సిఎం కె.సి.ఆర్. గారడి మాటలు జనగామ ప్రజలు ఎవ్వరు నమ్మరని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే దేవాదుల ప్రాజెక్టును నిర్మించామని, చీటకోడూర్ రిజర్వాయర్ కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేసిందని అన్నారు. గెలిచాక చేర్యాల రెవెన్యూ డివిజన్ చేస్తామనడం ఓట్ల కోసమేనని,రంగప్ప చెరువు అభివృద్ధిలో ప్రభుత్వం విఫలమైందని, భారాస నాయకుల మొఖం చూసి ఓట్లు పడవని ఎర్రబెల్లి ఓటమిని అంగీకరించారని,2 సార్లు ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా జనగామ నిరుద్యోగులకు ఏం చేసాడో చెప్పాలన్నారు. 2014, 2018 ఎన్నికల్లో కేసీఆర్ జనగామకు ఇచ్చిన హామీల్లో జనగామ నుండి హైదరాబాద్ వరకు ఇండస్ట్రియల్ కారిడార్, నర్సింగ్ కళాశాల, లెదర్ పార్కు, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్, రంగప్ప చెరువు పర్యాటక కేంద్రం, చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పర్యాటక కేంద్రంగా చీటకోడూర్ రిజర్వాయర్ హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. 'పల్లా' ప్రజల సేవకు రాలేదు, ప్రాంతాన్ని దోచుకోవడానికి వచ్చాడని, పల్లా అంటే పైసల మనిషి అని విమర్శించారు. ఎందరో త్యాగదనుల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణను ఆసాంతం దోచేసి,నిర్వీర్యం చేస్తున్న సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. తెలంగాణను దోచేసిన సీఎం, అది సరిపోదని భారత దేశాన్ని దోచేయాలని చూస్తున్నాడని, వారి చిత్తశుద్ధిని ప్రజలు గ్రహించాలన్నారు. నేను ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడినని, ప్రాంత ప్రజల మంచి చెడులు, కష్ట నష్టాలు తెలిసిన వాడిగా, ప్రజలతో మమేకమై ప్రజాసేవే లక్ష్యంగా, 20 సంవత్సరాలుగా ప్రజల మద్యే ఉన్నానని, రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి తాగు, సాగునీటి కోసం ప్రాంత అభివృద్ధి కోసం చేసిన కృషి ఈ ప్రాంత ప్రజలకు తెలుసని, తమ లక్ష్యం ప్రజాసేవ మాత్రమే అని, జనగామ నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పీటిసి గిరికొండల్ రెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ, టిపిసిసి మాజీ కార్యదర్శి కంచ రాములు, చారాబుడ్ల దయాకర్ రెడ్డి పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దా రెడ్డి, ఉడత రవియాదవ్, మేడ శ్రీనివాస్, గంగం




నర్సింహరెడ్డి, తరిగొప్పుల మండల అధ్యక్షులు సిలివెలు సంపత్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, బనుక శివరాజ్ యాదవ్, కొత్త కరుణాకర్ రెడ్డి, జనగామ పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగర బోయిన మల్లేష్, 9 వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల చందర్ , 16వ వార్డు రాం చందర్ ,22 వ వార్డు బాల్దే ఆంజనేయులు, యశ్వంతపురం ఎంపీటీసీ బాలరాజు గౌడ్, ఎంపీటీసీ వెంకిర్యాల పరుశురాములు, బచ్చనపేట ఎంపీటీసీ నల్లగొని బాల కిషన్ గౌడ్ , లింగాల నర్సిరెడ్డి, మోటే శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, పట్టూరి శ్రీనివాస్, జాయ మల్లేష్, వేముల మల్లేష్, రంగు రవి, బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేష్, కర్ర ఉదయ్, పాముకుట్ల మధు, యండి ఇస్మాయిల్, యండి మూజ్జు, ఎదునూరి యాదగిరి, కుకట్ల సుజాత, కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్దన్, కొమ్మూరి యువసేన జనగామ మండల వైస్ ప్రెసిడెంట్ గాజుల రాజు యాదవ్, అరవింద్ గౌడ్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపెల్లిని సన్మానించిన జమ్మికుంట కాంగ్రెస్ నేతలు




**జమ్మికుంట (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కవ్వంపెల్లి సత్యనారాయణ ను మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఫస్ట్ లిస్ట్ లో ప్రకటించినందుకు వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లు బాబు, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న పాల్గొన్నారు.

## కోరుట్ల త్రిశక్తి మాత దేవాలయంలో కుంకుమ పూజలు



**కోరుట్ల అక్టోబర్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ.... దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దగ్గర ప్రతి రోజు కుంకుమ పూజలు నిర్వహించబడునని ఆయన తెలిపారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా తేదీ 19-10-2023 గురువారం బోనాల పండుగ, తేదీ 20-10-2023 శుక్రవారం రోజున సరస్వతి పూజ, పిల్లలకు అక్షరాభ్యాసం జరుపబడునని అలాగే తేదీ 22-10-2023 ఆదివారం రోజున దుర్గాష్టమి మరియు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, కాబట్టి భక్తులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని సంఘ అధ్యక్షులు కటుకం గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, సహాయ కార్యదర్శి పోతని రాజేశం, కోశాధికారి ఆడువాల ప్రభాకర్ సభ్యులు కస్తూరి రాజేశ్వర్, చింత కృష్ణస్వామి, కట్ట బాలరాజు, అర్చకులు వినయ్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళిక మరణంపై కేటీఆర్ వ్యాఖ్యలు విడ్డూరం




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 17 (ప్రజామంటలు):** డిఎస్సీ వాయిదాతో కలత చెంది ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక ఎలాంటి ఉద్యోగాలకు కనీసం అప్లై కూడా చేసుకోలేదని కేటీఆర్ మాట్లాడ్డం విడ్డురంగా ఉందని బిజెపి జగిత్యాల జిల్లా లీగల్ సెల్ కో- కన్వీనర్, న్యాయవాది తునికి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మెట్పల్లి విలేకరులతో మాట్లాడుతూ బాధ్యత గల పదవిలో ఉండి కూడా ఒక విద్యార్థి మరణం పై మంత్రి హోదాలో అవాస్తవాలు మాట్లాడం సమంజసం కాదన్నారు. పదేళ్ళ టీఆరెస్ పాలనలో నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా పైగా వారి ఆత్మహత్యలకు ప్రేమవిఫలమే కారణమని పోలీసులచేత ప్రెస్ మీట్ పెట్టించడం మరీ దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రవళిక మరణంపై అసత్యాలు మాట్లాడిన మంత్రి కేటీఆర్ తెలంగాణ విద్యార్థి సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వేణుగోపాల్ డిమాండ్ చేశారు.

## జనగామ కలక్టర్ పై ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు




**జనగామ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్రజల శ్రేయస్సు, క్షేమాభివృద్ధి కొరకు పని చేయాల్సిన కలెక్టర్ ప్రజాపాలకుల కోసం పని చేయడం సిగ్గుచేటని విజయ్ కుమార్ అన్నారు. రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి అధికార పార్టీకి అనుకూలంగా పని చేయడం, ప్రజా పాలన మరచినట్టేనా కలెక్టర్ అని ప్రశ్నించారు.






శ్రీ గాయత్రి దుర్గా శరన్నవరాత్రులలో భాగంగా జగిత్యాల మార్కండేయ దేవాలయంలో మూడవరోజు శ్రీ చక్ర సమేత వేదమాత గాయత్రీ దేవి కమలపూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రి మాత కు నక్షత్ర హారతి



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చండీ హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న సర్పంచ్ బోనగిరి నారాయణ, రైతు బందు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజీ రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, జగిత్యాల ఆటో యూనియన్ అధ్యక్షులు తొలిప్రేమ శ్రీనివాస్ తదితరులు



దుర్గా నవరాత్రులలో భాగంగా జగిత్యాల పట్టణం లోని మార్కండేయ దేవాలయంలో దర్శనమిచ్చిన అమ్మవారు. ఉదయం నిత్య పూజ, మంగళ హారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం నిత్యపూజ, మాతలచే సామూహిక కమలార్చన, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ జరిగాయి. భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న పద్మశాలి సేవా సంఘ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు. వేదబ్రాహ్మణుల మంత్రోచ్చరణలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగుతోంది.

# చంద్రఘంటా మాత రూపంలో దుర్గామాత

## (రామ కిష్టయ్య సంగన భట్ల)




**ధర్మపురి అక్టోబర్ 17 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా మూడవ రోజున దుర్గామాత చంద్ర ఘంటా దేవి రూపధారిణియై ప్రత్యేక పూజలందుకున్నది. దుర్గామాత తృతీయ స్వరూపం చంద్ర ఘంటా దేవి మాతగా ప్రసిద్ధిగాంచింది. నవరా త్ర్యుపాసన లో మూడవ నాడు ఈదేవినే కొలుస్తారు. ఈమె స్వరూపం పరమ శాంతిదాయ కమై, కళ్యాప్రదమైనది. ఈమె మస్తకంపై అంకారం లో చంద్రుడు అర్థాకృతిలో ఉంటాడు. స్వర్ణస మ శరీరంతో భాసి ల్లుతుంది. ఈమె దశ హస్తాలలో దర్శనమిచ్చిన దుర్గామాత ఖడ్గాది శస్త్రాలు, బాణాది అస్త్రాలు రాజిల్లు తుంటాయి. సింహ వాహినియై ముద్ర సర్వదా యుద్ధోన్ముఖమై ఉంటుంది. ఘంటా సదృశమైన ఈమె చండ ధ్వనులకు అత్యాచారులైన దానవులు కంపిస్తారు. నవరాత్రులలో తృతీయ దినానికి ప్రత్యేకత ఉంది. మూడవ నాడు జరిగే పూజ సాధకుని మనస్సు, మణి పూర చక్రంలో ప్రతిష్ఠితమై ఉండి, దేవి కరుణ వల్ల సాధకునకు అలౌకిక వస్తు దర్శనమవుతుంది. దివ్య సుగంధానుభవం కలుగు తుంది. ఆమె కృపవల్ల సకల పాపాలన్నీ నశిస్తాయి. ఆరాధన సర్వఫల దాయక మవుతుంది. ఈమె ఆరాధన మాత్రం చేతనే సాధకునకు లభించే వీరత్వ లక్షణాలు నిర్భయాలతోపాటు సౌమ్యత్వ, వినమ్రత్వాలు లభిస్తాయి. మాత భక్తులు ఎక్కడికి వెళ్ళినా, వారిని చూసిన వారు సుఖశాంతులతో వర్ధిల్లుతారు. ఆ తల్లిని ఉపాసిం చడంతో సాంసారిక కష్టాలన్నీ విముక్తి పొందుతాయి. శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయంలో వేదపండితులు, ఋత్వికులచే మహా సంకల్పము, పృద్వీకలశ, గణపతి పూజ, స్వస్తిః పుణ్యహ వచనము, ఋత్విక్ వరణము, అఖండ దీప స్థాపన, నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురారోపణ, మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి చతుష్షి పూజ, శ్రీచక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్ర పుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా, సువాసిని పూజలు జరిగినవి. అమ్మ వారు "చంద్ర ఘంట" రూపములో గులాబి రంగు చీరలో మల్లెపూలు, బిల్వపత్రి దండలు ధరించి భక్తులకు దర్శనం ఇచ్చినది. దేవస్థాన ఈఓ ఎస్.శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, సభ్యులు గందె పద్మ శ్రీనివాస్, అక్కెనపెల్లి సురేందర్, చుక్క రవి, ఇనుగంటి రమా వెంకటేశ్వర్ రావు, గునిశెట్టి రవీందర్, వేముల నరేష్, పర్యవేక్షించారు. వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్. ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, ద్యావళ్ళ సాయి శర్మ, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రము శ్రీ యోగ, ఉగ్ర నృసింహస్వామి వార్ల ఊరేగింపు సేవ "శేషవాహనంపై గ్రామములోని పురవీధులలో తిరిగి దేవాలయమునకు తెచ్చారు. రాత్రి అమ్మవారికి షోడషోపచార పూజతో మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరుపబడినవి.

### నవదుర్గ సన్నిధిలో ప్రత్యేక పూజలు:

నూతన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో గత తొమ్మిది సంవత్సరాలుగా నవదుర్గ సేవా సమితి ధర్మపురి ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థమై నిర్వహించే శ్రీ దుర్గా శరన్నవరాత్రోత్సవలలో భాగంగా మూడవ రోజు అమ్మవారిని శ్రీ చంద్ర ఘంటా దుర్గా అలంకరణ రూపంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చతుష్షష్టి పూజ, మంత్రపుష్పం, మంగళ నీరాజనం విశేష పూజలను వేద పండితులు కాసర్ల వంశీ కృష్ణ శర్మ అర్చకత్వంలో జన్మంచి వంశీకృష్ణ, నారంభట్ల ప్రశాంత్ శర్మ, కసోజ్జుల బాలకృష్ణ శర్మలు నిర్వహించారు. నర్మదేశ్వర మందిరంలో మధు శంకర శర్మ పాలె పు చంద్రమౌళి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్న కొత్తపల్లి అభినాష్



**జనగామ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** హైద్రాబాద్ లోని బిసి సాదికారక భవన్ లో నాయిబ్రాహ్మణ జన సంస్థ అధ్యక్షులు మురహరి శ్రీదర్ నిర్వహించిన ప్రతిభ పురస్కారాల ప్రదానం 2023 సంవత్సరంలో ఉత్తమ సేవారత్న పురస్కారం జనగామకు చెందిన కొత్తపల్లి అభినాష్ అందుకున్నారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సూర్యపల్లి సారంగపాణి, ప్రొఫెసర్ సావిత్రి, కవి రాపోలు సుదర్శన్, పారిశ్రామిక వేత్త రాంబాబు చేతుల మీదుగా ఈ పురస్కారం పొందారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ లింగం, ప్రముఖ సినీనటులు రాంఖీ, చేర్యాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా దేవికి పూజలు

**కొడిమ్యాల అక్టోబరు 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో వందే మాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గా దేవికి కరీంనగర్ నుండి వచ్చిన లక్ష్మణ్ శర్మ పంతులు పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, శంకర్ మల్లన్న హ్యూమన్ నెట్వర్క్అధినేత బింగి మనోజ్, గ్రామ ప్రముఖులు కొమురవెల్లి రాకేష్, శరత్, ఏనుగు ఆదిరెడ్డి, వందే మాతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, మహిళలు, ప్రజలు, పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన బోర్నపల్లి కాంగ్రెస్ నాయకులు



**రాయికల్ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** రాయికల్ మండల బోర్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దంటిక రాజేశం, పొన్నం నరేష్, వెంగల రాజు వారి అనుచరులు 20 మంది బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సర్పంచ్ పాదం లత రాజు, ఎంపీటీసీ పెంద్రం కవిత శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, నాయకులు రాగుల స్వామి, మాజీ సర్పంచ్ గంగారాం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్ అనురాధ



**రాయికల్ అక్టోబర్ 17 (ప్రజా మంటలు):** రాయికల్ పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ మ్యాకల అనురాధ, రాయికల్ పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్ బి పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, లైబ్రరీ చైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్ కాంతారావు, యూత్ నాయకులు మోర రామ్మూర్తి, ఎలిగేటి అనిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (17-10)_times of varha main (13-2).qxd 10/18/2023 5:07 AM Page 5



# విశాఖ శ్రీ శారద పీఠంలో...

# మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు, ఎమ్మెల్యే వొడితల దంపతుల ప్రత్యేక పూజలు

### రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కెప్టెన్, సతీష్ కుమార్ దంపతులు



**విశాఖపట్నం అక్టోబరు 17 (ప్రజామంటలు):** విశాఖ శ్రీ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి, ఉత్తర పీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న కెప్టెన్, సతీష్ కుమార్ దంపతులు మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు సరోజినీ దేవి దంపతులు, హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ డాక్టర్ షమిత దంపతులు మంగళవారం విశాఖపట్నం లోని శ్రీ శారదా పీఠం సందర్శించారు. విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహా స్వామి వారి, ఉత్తర పీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని దర్శించుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శ్రీ రాజ శ్యామల అమ్మవారిని దర్శించుకుని శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని పండితుల మంత్ర పఠనం మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహా స్వామి వారు కెప్టెన్, సతీష్ కుమార్ దంపతులకు అందజేసి ఘనంగా వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా కెప్టెన్, సతీష్ కుమార్ మాట్లాడుతూ.... అత్యంత పవిత్రమైన శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శారదా పీఠాన్ని సందర్శించడం అలాగే అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం, పీఠాధిపతుల ఆశీర్వాదం పొందడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని, మంచి పంటలు పండాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొంది ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలని, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా పాడిపంటలతో విలసిల్లాలని, అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# ధర్మసమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గొల్లపల్లి చిరంజీవి



**జనగామ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** ధర్మసమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గొల్లపల్లి చిరంజీవిని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిరంజీవి మాట్లాడుతూ విశారదన్ కు ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి విడత లిస్టు బీసీ, ఎస్సీ, ఎస్టీ 53 మందిని నిర్ణయించి వారికి మొదటి విడత టికెట్లు ఖరారు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 7 శాతం లేని అగ్రకుల బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, ఇతర పార్టీల దుష్ట వైఖరి కుటిల రాజకీయాలను మోసపూరిత హామీలను ప్రజాక్షేత్రం ఈ ఎన్నికల్లో ఎండగడతామని, 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ, ఎస్టీల తరపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ పార్టీ టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని, జనగామ నియోజకవర్గంలో సబ్బండ కులాలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిట్టయ్య, పరశురాం, ప్రశాంత్, ఉమా, రవి, లక్ష్మణ్, రవి, రాము ప్రశాంత్ పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్ట్ అన్యాయం

### ప్రజాస్వామ్యంలో రాజకీయ కక్షలు సరికాదు

### పీసీసీ జనరల్ సెక్రటరీ డా. కోట నీలిమ



**సికింద్రాబాద్ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టును సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమా ఖండించారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కాస్తా ఆలస్యమైనప్పటికీ చివరికి న్యాయం గెలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో వ్యక్తులపై ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎగదోయడం ప్రజాస్వామ్యంలో మంచి సంప్రదాయం కాదన్నారు. 73 ఏండ్ల వయస్సులో ఉన్న ప్రజా నాయకుడిని వెంటాడి, వేటాడినట్లుగా కేసులు పెట్టి, జైల్ లో పెట్టడం ఎవరు హర్షించరని అన్నారు.


# స్వాతంత్ర సమరయోధుడి జాన ఆగయ్య మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్



**భీమదేవరపల్లి అక్టోబర్ 17 (ప్రజామంటలు):** మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఆంధ్రజ్యోతి సీనియర్ విలేకరి జాన రమేష్ తండ్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు జాన ఆగయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. వీరి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, సదానందం, శ్యాం, రామరావు, వేణు గోపాల్, ఈశ్వర్, శ్రీనివాస్ తదితరులు వున్నారు.

# గాయత్రి అవతారంలో భద్రకాళి అమ్మవారు



**భీమదేవరపల్లి అక్టోబర్ 17 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణకే తలమానికమైన కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ భద్రకాళి అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు గాయత్రీ దేవికి చతుసష్టి సహిత లలితా సహస్రనామార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు, దేవాలయ ఉపప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు సదానందం, మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, వీరభద్రయ్య, వినయ్ శర్మ, శరత్ చంద్ర, శివకుమార్ సిబ్బంది రవీందర్ శ్రీధర్, సందీప్, రాజు, బిక్షపతి భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలి

### జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్




**జగిత్యాల అక్టోబర్ 17 (ప్రజామంటలు):** జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. కార్యాలయంలో పోలీసుల గౌరవవందనం స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నిర్భయంగా ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కి కాల్ చేయవచ్చునని తెలిపారు. తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని అలా ఎవరైనా చేస్తే చట్టానికి లోబడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులో ఆగిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల డబ్బులు విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే, యూనియన్ గౌరవ అధ్యక్షులు సిహెచ్. రాజారెడ్డి



**జనగామ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ డబ్బులు వివిధ బ్యాంకులలో ఎంఐ ఆగిపోయిన వాటిని వెంటనే కారణాలు తెలుసుకొని, ఆ సమస్యలు పరిష్కరించి వెంటనే వాటిని విడుదల చేయించాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ ఎస్ రమేష్ బాబుకు మెమోరాండం ఇచ్చినట్లు యూనియన్ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, వన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. జనగామ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా మంజూరై బ్యాంకుల్లో జమా అయిన డబ్బులు, వివిధ సాంకేతిక కారణాల చేత లబ్ధిదారులకు అందకుండా పోయాయని, సుమారు 300 మంది లబ్ధిదారుల బ్యాంకులలో ఆగిపోయాయని వాటిని వెంటనే సాంకేతిక లోపాలను తొలగించి క్లియర్ చేసి డబ్బులు లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా డిప్యూటీ లివర్ కమిషనర్ రమేష్ బాబు వివిధ సమస్యలతో కూడిన మెమొరండం అందజేసారు.రాష్ట్ర అధికారులు కోరిన విధంగా మ్యాండేట్ ఫారాలు పూర్తి చేసి నింపి పంపినప్పటికిని, సమస్యలు గుర్తించి వాటిని సరి చేసినప్పటికీని సిబ్బంది లేక సకాలములో నేటికీ లబ్ధిదారులకు అందించలేకపోతున్నారని, వెంటనే పండుగ లోపు పేద పేదలైన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల డబ్బులు అందించి ఆదుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల లేబర్ కార్డు రెన్యువల్ ను 10 సంవత్సరాలకు పొడిగించాలని,వివిధ సందర్భాల్లో ఇచ్చే డబ్బును లక్షా 50 వేలకు పెంచాలని, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమాను 10 లక్షల రూపాయలకు పెంచాలని, 50 సంవత్సరాలు పైబడిన భవన నిర్మాణ కార్మికులందరికీ నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని మెమోరాండంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల అజయ్ దత్తు, మాలోతు సీతారాం నాయక్ పాల్గొన్నారు.

# 'యుద్ధం' ప్రపంచానికి మహా వినాశనం



పాలస్తీనా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం ఇప్పటికే వేలాది మంది సామాన్య పౌరులను బలి తీసుకుంది. అక్కడ దిన దిన గండంగా గడుపుతున్న సామాన్య ప్రజల గోడు ప్రపంచానికి వినిపించడం లేదు. ప్రపంచం మొత్తం కుగ్రామమైన వేళ యుద్ధ మూల్యం ప్రపంచంలోని ప్రతి సామాన్యుడి మీద పడకమానదు. ఆ యుద్ధ పర్యవసానంగా ఇప్పటికే భారతదేశంలో నిత్యవసర నూనెల ధరలు పెరిగాయి. ప్రస్తుత పర్యావరణ వినాశన కాలంలో యుద్ధం దేశాలన్నింటికీ ఆర్థిక సామాజిక పర్యావరణ సవాలను విసరక మానదు. ఇప్పటికైనా అగ్ర రాజ్యాలు మేల్కొని ఈ రాక్షసక్రీడను ఆపే ప్రయత్నం చేయకపోతే ఇజ్రాయిల్ పాలస్తీనా ఒక స్మశానంగా మారే అవకాశం ఉంది. యుద్ధ కారణం ఏదైనా చర్చలను ఎదపై ఎత్తుకొని ప్రపంచ శాంతిని ప్రబోధించాలి. తల్లిదండ్రుల ఒడిలో ప్రశాంత జీవనం గడపాల్సిన చిన్నారులు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతుండడం ఈ యుద్ధంలో కలవరాన్ని సృష్టిస్తున్నటువంటి అంశం. నిరంతర బాంబు శబ్దాలతో చిన్నారుల కర్ణభేరి రక్తదారులను చిమ్ముతోంది. తమ కన్న బిడ్డలను కాపాడుకోవడానికి వారిపై రక్షణ కవచాలుగా పడుకొని తల్లిదండ్రులు మృతి ఒడిలోకి చేరుకుంటున్నారు. ఎక్కడ చూసినా తెగిపడ్డ అవయవాల భయానక దృశ్యాలు హృదయ వేదనకు గురిచేస్తున్నాయి. అగ్ర రాజ్యాలు యుద్ధంలో తలబడుతున్న దేశాలకు వత్తాసు పలకడం మాని ప్రపంచ శాంతి దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. జరుగుతున్న మారణ హోమాన్ని ఆపి, ఇజ్రాయిల్ పాలస్తీనా భవిష్యత్ తరాలను సురక్షితంగా కాపాడుకోవాల్సిన అవసరం నేడు ప్రపంచమే ఒక గ్రామంగా, ప్రపంచ పౌరులుగా మన అందరి బాధ్యత.

**వ్యాసకర్త: పెట్లోజు సోమేశ్వరాచారి,**
**అఖిల భారత శాంతి సంఘం, ప్రధాన కార్యదర్శి,**
**జనగామ జిల్లా**

### మోతే తాళ్లలో శ్రీ మహంకాళి అమ్మవారి ఆభరణాలు 'అమ్మవారి పుస్తెలు, చైన్' సుమారు రెండు తులాలు దొంగిలించబడ్డాయి. సీసీ కెమెరాలో రికార్డు అయిన దొంగలించిన వ్యక్తి ఫోటో



# భారత జాగృతి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో మహా బతుకమ్మ సంబరాలు..



### పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**జగిత్యాల అక్టోబర్ 17 (ప్రజామంటలు):** భారత జాగృతి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన మహా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగతో మహిళలు, యువతులు సాంప్రదాయబద్ధంగా పండగను జరుపుకుంటున్నారు. మన పండగలను పిల్లలకు తెలియజేస్తూ పండగల విశిష్టత చెప్పాలి. ముఖ్యమంత్రి కృషితో పల్లెలు కాలంతో సంబంధం లేకుండా పచ్చదనం, జల కళ తో సుభిక్షంగా ఉన్నాయి అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు కవిత. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజా ప్రతినిధులు, జాగృతి నాయకులు జమున,నీలగిరి రాజేందర్,జాగృతి నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (17-10)_times of varha main (13-2).qxd 10/18/2023 5:07 AM Page 6



# గొల్లపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమన్వయ సమావేశం

### గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి కొప్పుల పిలుపు






**గొల్లపల్లి అక్టోబర్ 17 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ, ప్రజా ప్రతి నిధులు, నాయకుల సమన్వయ సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని పార్టీ శ్రేణులకు మంత్రి కొప్పుల పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం లేనిదే గెలుపు ఉండదని, ఇందుకోసం అంతా కలిసికట్టుగా ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ప్రారంభించిన ప్రజా ఆశీర్వాద యాత్రకు మంచి స్పందన.. ఆదరణ లభించిందని.. ఇతర గ్రామాల్లో ను యాత్ర చెప్పాడుతామని చేప్పారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన పథకలు ఇంటిఇంటికి వివరిస్తామన్నారు. నియోజక వర్గానికి గడిచిన పదేళ్ళ కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజలు మరోసారి బీఆరెస్ కు పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని పార్టీ శ్రేణులు చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని హామీలు ఇచ్చిన నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులను మంత్రి పేరుపేరునా ఆప్యాయతతో పలుకరించి.. పార్టీ విజయానికి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి కొప్పుల కోరారు. అనంతరం వైశ్య భవన్ లో కాంగ్రెస్ బిజెపి నుండి మహిళలు, యువకులు 100 బిఆర్ఎస్ లో చేరారు. అలాగే రాగపట్నం గంగదేవిపల్లి లోత్తునూరు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండోర్ కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మండలాల జెడ్పీటీసీ, యంపిపి, యంపిటిసి లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, సింగిల్ విండో చైర్మన్ లు, పార్టీ మండల అధ్యక్షులు, మండల, గ్రామ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, రైతు బంధు సమితి సభ్యులు, కో ఆప్షన్ లు, యూత్, మహిళ ఆర్గనైజేషన్ సభ్యులు, క్లస్టర్, లీగల్, అడ్వైజరీ సభ్యులు పాల్గొన్నారు.

# అప్నా బూత్ మజ్బూత్ హై...ఆచరణలో పెట్టండి

### జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ గౌడ్



**సికింద్రాబాద్ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** రాబోవు ఎన్నికల్లో కార్యకర్తలు చిత్తశుద్ధితో, నిబద్ధతతో పనిచేయాలని, అప్నా బూత్ మజ్బూత్ హై... అనే ప్రధాని మోడీ మాటలను ఆచరణలో పెట్టాలని సికింద్రాబాద్ మహంకాళి బీజేపీ ప్రెసిడెంట్ బి.శ్యాంసుందర్ గౌడ్, పార్లమెంటరీ బీజేపీ కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బన్సీలాల్ పేట డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయాన్ని పద్మారావునగర్ లో వారు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..రాబోవు ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, పెద్ది రవీందర్, గుండు కృష్ణ, ఎస్. రాజు, వై. శ్రీనివాస్ ముదిరాజ్, టీవీఎన్. రాజేశ్, సత్యనారాయణ, కుర్మశంకర్, దిలారి లక్ష్మి, శివలింగం పాల్గొన్నారు.





జగిత్యాల పట్టణ గోవిందుపల్లిలో శ్రీ దుర్గా శరన్నవరాత్రీ ఉత్సవాలలో భాగంగా నవదుర్గ పీఠక్షేత్రంలో నవదుర్గా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, దుర్గామాత భక్తులు, తదితరులు. కవితకు అమ్మవారి చిత్ర పటాన్ని అందజేసిన అమ్మవారి ఉపాసకుడు, కస్తూరి (దుర్గ) శ్రీనివాస్ మరియు దుర్గ భక్త బృందం

# మాది చేతల ప్రభుత్వం అని నిరూపించాం

### ఆచరణ సాధ్యం అయ్యే పథకాలతోనే మేనిఫెస్టో
### కాంగ్రెస్‌ను నమ్ముకుంటే అధోగతి తప్పదు.. చేనేత కార్మికులను ఆదుకున్న ఘనత మాది
### కెటిఆర్ ఎమ్మెల్యే కావడం ఇక్కడి వారి అదృష్టం
### సిరిసిల్ల ఎన్నికల ప్రచార సభలో కెసిఆర్ వెల్లడి




**సిరిసిల్ల,అక్టోబర్17 :** బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను అడ్డగోలుగా పెట్టలేదని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను నమ్మితే ఖతం అవుతామని హెచ్చరించారు. సమైక్య పాలనలో మొత్తం నాశనం అయిపోయింది. అప్పర్ మానేరు నుంచి సిరిసిల్ల వరకు సజీవ జలధారగా మారింది. సమైక్య పాలనలో అప్పర్ మానేరు అడుగంటింది. సిరిసిల్లతో నాకు ఎంతో అనుబంధం ఉందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. రేషన్‌కార్డుదారులు అందరికీ సన్న బియ్యం ఇస్తాం. ఓట్ల కోసం మేం అబద్ధాలు చెప్పలేదు. సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ధరణిని బంగాళాఖాతంలో వేస్తారు. కాంగ్రెస్ వస్తే రైతులు ఆగం అవుతారు. దిక్కుమాలిన కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు. దుర్మార్గులు పెట్టె పీకులాటకు రైతులు ప్రమాదంలో పడతారు. కాంగ్రెస్ నేతల మాటలు కైలాసం ఆటలో పాము మింగినట్టే ఉంటాయి. మంగళవారం నాడు సిరిసిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఃఖా ప్రజా ఆశీర్వాద సభ వేదిక మీద నుంచి ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.... 'ఇది చేతల ప్రభుత్వం.. చేనేతల ప్రభుత్వం. కలలో కూడా ఊహించనంత అభివృద్ధి జరిగింది. బతుకమ్మ చీరలను దుర్మార్గులు కాలబెడుతున్నారు. చేనేత కార్మికులను కాపాడేందుకే ఆ పథకాన్ని ప్రవేశపెట్టాం. అప్పట్లో చేనేతల ఆత్మహత్యలు చూసి కళ్ల నీళ్లు పెట్టుకున్నాం. చేనేత కార్మికులకు అండగా ఉంటాం. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం. వేసవిలో కూడా అప్పర్ మానేరు ఉరకలేస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలే కరెంట్ చాలని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను నేను వినలేదు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింల గొడవలు లేవు. ప్రతిపక్షాలు సోయి తప్పి దుర్మార్గం చేస్తున్నారు. అబద్ధాలతో, ఆపద మొక్కులతో వచ్చే వారిని నమ్మొద్దని కేసీఆర్ హితవు పలికారు. బతుకమ్మ చీరలను కాలుస్తున్న నేతలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అప్పుల పాలైన నేతన్నల కన్నీళ్లు తుడిచే గొప్ప పథకం అది అని కేసీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మీ ఎమ్మెల్యే కావడం మీరంతా అదృష్టవంతులు అని కేసీఆర్ పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యల విషయంలో నాపై పోరాటం చేసి వారికి కావాల్సిన అవసరాలు, మరమగ్గాలను ఆధునీకరించేందుకు డబ్బులతో ఇతర సదుపాయాలు తీసుకొచ్చారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల పరిస్థితి మార్చి.. ఇవాళ చల్లగా బతికే పరిస్థితి తీసుకొచ్చారు. సోలాపూర్ ఎలా ఉంటదో సిరిసిల్ల అలా కావాలి. మీకు ఒక్క మాట హామీ ఇస్తున్నా. మళ్లీ మనమే గెలవబోతున్నాం. చేనేత కార్మికుల అవసరాలు తీర్చడానికి నేను ప్రభుత్వం మీ వెంట ఉంటది.. అని హామీ ఇస్తున్నానని కేసీఆర్ తెలిపారు. కొంత మంది దుర్మార్గులు ఉంటారని ప్రతిపక్షాలను ఉద్దేశించి కేసీఆర్ మండిపడ్డారు. నీచాతీ నీచంగా, రాజకీయం చేసే చిల్లరగాళ్లు ఉంటారు. చేనేత కార్మికులు బతకాలి. మరమగ్గాలు నడవాలి. అవన్నీ జరగాలంటే వారికి పని పుట్టించాలి. ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకోవాలి. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలకు ప్రభుత్వం ఉచితంగా బట్టలు అందిస్తోంది. కనీసం కోటి కుటుంబాలకు నిరుపేదలకు బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చాం. ఆ పథకం ద్వారా రూ. 300 కోట్లతో ఇక్కడ పరిశ్రమకు పని దొరుకుతోంది. పేదలకు బట్టలు అందుతున్నాయి. కానీ కొంత మంది దుర్మార్గులు ఆ చీరలను తీసుకుపోయి కాలవెట్టి మాకు ఈ చీరలు ఇస్తారా..? ఆ చీరలు ఇస్తారా..? అని అంటున్నారు. నిన్ను ఎవరు కట్టుకోమన్నారు.. ఎవరైనా బతిమాలిడారా..? అని కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఇక్కడ ఉరి పెట్టుకుని అప్పులపాలైన చేనేత కార్మికుల కన్నీళ్లు తుడిచే గొప్ప మానవతా దృక్పథంతో చేపట్టిన పథకం అది. ఇక్కడ పని చేస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్ ఆ పథకం ప్రతిపాదిస్తే.. కేబినెట్ ఆమోదించింది.. చేనేత కార్మికులను కాపాడుకోవాలని చేసుకున్నాం. కొందరు దుర్మార్గాల మాటలను నమ్మొద్దు, వినొద్దు అని కేసీఆర్ సూచించారు.

# జీటీఏ డెట్రాయిట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్,అక్టోబర్17 (ప్రజామంటలు): :** గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (జీటీఏ) ఆధ్వర్యంలో డెట్రాయిట్ చాప్టర్‌లో మంగళవారం బతుకమ్మ పండుగ వేడుకగా జరిగింది. వందలాది మంది మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బతుకమ్మలను పేర్చి.. గౌరీ దేవిని స్మరిస్తూ జానపద పాటలు పాడుతూ, ఆటలు ఆడారు. ఈ సందర్భంగా జీటీఏ యూఎస్ఏ ప్రెసిడెంట్ ప్రవీణ్ కేసిరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచమంతా వ్యాపింపజేయడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో మొదటిసారిగా జరిగిన ఈ వేడుకకు అపూర్వమైన స్పందన లభించిందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు రుచికరమైన ఆహారం, ఫేస్ పెయింటింగ్ వంటి వినోద కార్యక్రమాలు నిర్వహించారు. సుమారుగా 50 మంది వలంటీర్లు బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడంలో తమవంతుగా కృషి చేశారు.

కొలరాడోలోని డెన్వర్ చాప్టర్‌లోనూ బతుకమ్మ వేడుకను వైభవంగా నిర్వహించారు. నిర్వహణ కమిటీ సభ్యులు సుష్మా పదుకొణె, సుమ కలువల, స్వప్న చింతపల్లి, స్వప్న కాల్వల కార్యక్రమాన్ని పర్యవేక్షించింది. జీటీఏ యూఎస్ఏ ట్రస్టీ బోర్డు సభ్యులు కృష్ణప్రసాద్ జలిగామ, సంతోష్ కాకులవరం, మల్లికార్జున్ పదుకోనే, మహేష్ వెనుకదాసుల, డెట్రాయిట్ నగర బాధ్యులు కమల్ పిన్నపురెడ్డి, వెంకట్ వదనాల, లక్ష్మీనారాయణ కర్నాల, మధుసూధన్ రెడ్డి మాలుగారి, సత్యధీర్ గంగసాని, శ్రీరామ్ జాల, కరుణాకర్ కందుకూరి, యుగంధర్ భూమిరెడ్డి, యాదగిరి ఐలేని, వెంకట్ నటాల, ప్రేమ్ రెడ్డి చింతపల్లి, అరుణ్ బచ్చు, వినోద్ ఆత్మకూర్, డాక్టర్ రాకేష్ లట్టుపల్లి, మహేశ్ బాబు బురుల్లు, వలంటీర్లు సురేందర్ నాగిరెడ్డి, సాయినాథ్ లచ్చిరెడ్డిగారి, సందీప్ నారాయణప్ప, గోవిందరాజన్ తట్టాయి, రాహుల్ పాల్ రెడ్డి, అభిలాష్ భూమిరెడ్డి, రమాకాంత్ బానూరి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 39 లక్షల ఋణాల పంపిణి..

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం




**జగిత్యాల అక్టోబర్ 17 (ప్రజామంటలు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల ద్వారాసంఘ సభ్యులకు స్వల్పకాలిక అప్పుల క్రింద 39 లక్షల 26 వేల రూపాయలు సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా సంఘ సభ్యులకు అందించడం జరిగింది. సంఘ అద్యక్షులు మాట్లాడుతూ మహిపాల్ సంఘం నుండి అప్పు పొందిన రైతులు సకాలంలో అప్పులు చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. జగిత్యాల, పోలాస, హస్నాబాద్, చలిగల్, కండ్లపల్లి, అంబారిపేట, చేర్లపల్లె గ్రామాల రైతు సభ్యులకు 21 మందికి కలిపి మొత్తం స్వల్ప కాలిక అప్పుల కింద 39 లక్షల 26 వేయిల రూపాయలు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు శీలం సురేందర్, కార్యదర్శి గాజెంగి వేణు, సంఘ సిబ్బంది సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సమక్షంలో చేరికలు



**గొల్లపల్లి / హైదరాబాద్ అక్టోబర్ 17 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండలంలో పలువురు బీజేపీ మరియు బిఆర్ఎస్ పార్టీల నుండి హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో మండల వార్డ్ మెంబెర్స్ ఫోరమ్ అధ్యక్షులు, బిఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి గురిజాల బుచ్చిరెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కచ్చు మల్లయ్య, పడాల సత్తన్న, వెనుగుమట్ల వార్డు సభ్యులు ఎల్లాల లింగారెడ్డి, గ్రామ యూత్ కన్వీనర్ ఎల్లాల విక్రమ్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలేటి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, రాజేశ్వర్ రావు, నేరేళ్ల మహేష్, వూటూరి సతీష్ గౌడ్, తదితురులు ఉన్నారు.

# కాంగ్రెస్ కలలో కూడా అధికారంలోకి రాదు

### కొప్పుల ఈశ్వర్
### ఉప సర్పంచ్‌తోపాటు 50 మంది బిఆర్ఎస్‌లో చేరిక

**జగిత్యాల అక్టోబర్ 17 (ప్రజామంటలు):** బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామ ఉప సర్పంచ్ రేణుక, గ్రామ యూత్ అధ్యక్షుడు బిడారి తిరుపతితో పాటు మరో 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి సంకోజు తిరుమల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కలలో కూడా అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. అలవి కానీ హామీలతో ఆ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని విమర్శించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా బీఆర్ఎస్ మూడోసారి విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో పొరండ్ల లచ్చయ్య, పొరండ్ల రామయ్య, పొరండ్ల కోటయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ వారి దసరా, బతుకమ్మ ధమాకా..

### పది మంది విజేతలకు రూ. 9900 నగదు బహుమతి





**జగిత్యాల అక్టోబర్ 17 (ప్రజామంటలు):** బతుకమ్మ దసరా ధమాకాలో భాగంగా ఆర్టీసీ వారు ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికుల కోసం బహుమతుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా ఈనెల 21 నుండి 30 తేదీ వరకు ప్రయాణించే ప్రయాణికులు తాము తీసుకున్న బస్సు టికెట్ వెనుక తమ పేరు సెల్ నెంబర్ రాసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లో వేసినట్లయితే 5 గురు మహిళలకు, 5 గురు పురుషులకు రూ . 9900 నగదు విజేతలకు అందజేయబడునని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప ఒక ప్రకటనలో తెలిపారు.

# సిద్ధిపేట స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నా

### ఈ గడ్డ ఇచ్చిన బలమే నన్ను నడిపిస్తోంది
### దేశం ఆశ్చర్య పోయేలా తెలంగాణ అభివృద్ధి
### హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్
### ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**సిద్ధిపేట,అక్టోబర్17 :** సిద్ధిపేట స్ఫూర్తితోనే తాను ముందుకు సాగుతున్నట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ గడ్డతో అనుబంధమే తనను తెలంగాణ సీఎం అయ్యేంత ఎత్తుకు తీసుకెళ్లిందని చెప్పారు. సిద్ధిపేటలోని ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. ఇవాళ తెలంగాణ దేశమే ఆశ్చర్యపోయేలా అభివృద్ధి సాధించిందని, అలా పాలన సాగిస్తున్నామంటే అది సిద్ధిపేట గడ్డ తనకు అందించిన బలమేనని అన్నారు. ప్రతి సందర్భంలోనూ తనను విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని చెప్పారు. దేశమే ఆశ్చర్యపోయేలా తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నానంటే అది సిద్ధిపేట అందించిన స్ఫూర్తే అని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ గడ్డ నాకు అందించిన బలమే తనను నడిపిస్తుందని, ఈ ఊరి పేరు వింటే నా జన్మభూమి గొప్పదనే భావన కలుగుతుందని అన్నారు. 'ఈ గడ్డ నన్ను పెంచి పెద్ద చేసింది. చదువు చెప్పింది. రాజకీయంగా నాకు జన్మనిచ్చింది. నన్ను తెలంగాణ ముఖ్యమంత్రిని చేసే స్థాయికి తీసుకెళ్లింది. ప్రతి సందర్భంలో నన్ను విజేతగా నిలబెట్టిన ఈ గడ్డ రుణం ఎన్నటికీ తీర్చుకోలేను.' అని పేర్కొన్నారు. నేను ఊహించిన దానికంటే ఎన్నో రెట్లు, బ్రహ్మాండంగా సిద్ధిపేటను అభివృద్ధి చేశారని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావుపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆరు అడుగుల బుల్లెట్ హరీశ్‌రావు.. అంటూ కొనియాడారు. ఇక సిద్ధిపేటకు అన్ని వచ్చాయ్.. ఒక గాలి మోటార్ రావాల్సి ఉందని కేసీఆర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. సిద్ధిపేటకు ఏం జరిగిందో నేను చెప్తే బాగుండదు. నేను హరీశ్‌రావును పొగిడినట్టు అయితది.

# బిగ్‌బాస్ సీజన్-7లో అతడినే విన్నర్‌గా ప్రకటిస్తారా..?






బిగ్‌బాస్ సీజన్-7 చెప్పినట్లు ఉల్టా -పుల్టాగా సాగుతోంది. ఇంట్లో ఉన్న సభ్యుల్లో కొందరు మాత్రమే ఆట సరిగ్గా ఆడుతున్నారు. కొందరు తూతూ మంత్రంగానే లాగిస్తున్నారు. మైండ్‌గేమ్ ఆడేవాళ్లల్లో శివాజీ ఒకరు. తనకంటే ఒక ఫ్యాన బేస్ క్రియేట్ చేసుకున్నాడు. బిగ్‌బాస్ సీజన్-7 చెప్పినట్లు ఉల్టా -పుల్టాగా సాగుతోంది. ఇంట్లో ఉన్న సభ్యుల్లో కొందరు మాత్రమే ఆట సరిగ్గా ఆడుతున్నారు. కొందరు తూతూ మంత్రంగానే లాగిస్తున్నారు. మైండ్‌గేమ్ ఆడేవాళ్లల్లో శివాజీ ఒకరు. తనకంటే ఒక ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్నాడు. అయితే ఇంట్లో టాప్ కంటెస్టెంట్స్‌లో ఒకడిగా ఉన్న శివాజీని బయటకు పంపారు. అదో పెద్ద సంచలనంగా మారింది. ఇదంతా అయ్యాక సోమవారం జరిగిన ఎపిసోడ్‌లో బిగ్‌బాస్ శివాజీని కన్ఫెషన్ రూమ్‌లోకి పిలిచి చెయ్యి ఎలా ఉందో అడిగారు. కొంత ఇబ్బందిగానే ఉందని శివాజీ సమాధానమిచ్చారు. దీంతో బిగ్ బాస్ 'శివాజి.. మీరు వైద్య పరీక్షల కోసం బయటకు రావాల్సి ఉంటుంది. స్కానింగ్ అయిన తర్వాత మళ్లీ లోపలికి పంపుతాము. ఈ విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పి బయటకు రండి' అని చెప్పాడు బిగ్‌బాస్. దాంతో శివాజీ కంటెస్టెంట్స్ అందరినీ గార్డెన్లోకి పిలిచి 'నేను వెళ్లొస్తాను' అంటూ మెయిన్ గేట్ వైపు వెళ్లాడు. దీంతో అక్కడున్న వాళ్లంతా ఆయన ఎలిమినేట్ అవుతున్నాడని అనుకుని కన్నీరుమున్నీరయ్యారు. అప్పుడు శివాజీ అసలు విషయం చెప్పాడు. అయినా ఎవరూ నమ్మలేదు. ప్రశాంత్, యావర్ విపరీతంగా ఏడ్చారు. శివాజీ వెళ్లిన కాసేపటికి స్టోర్‌రూమ్‌లో బెల్ మోగింది. కాఫీ పౌడర్‌ను పంపించారు. అది చూసిన అమర్‌దీప్ 'కాఫీ పంపించారు అంటే శివాజి అన్న మళ్లీ వస్తున్నారు' అని అర్థం అన్నాడు. దీంతో అందరూ సంతోషపడ్డారు. ఆ కాసేపటికే శివాజి హౌస్‌లోకి అడుగు పెట్టాడు. బిగ్ బాస్ కాఫీ పౌడర్ పంపించడంతో శివాజి సర్‌ప్రైజ్ ఫీల్ అయ్యాడు. అనంతరం కెప్టెన్ ప్రిన్స్ యావర్‌ను తనకు సహాయం చేయడం కోసం ఇద్దరు డిప్యూటీలను ఎంపిక చేసుకోవాలని బిగ్‌బాస్ చెప్పాడు. అతను శివాజీ సందీప్‌లను ఎంచుకు న్నాడు. వాళ్లిద్దరికి కూడా కెప్టెన్‌కు లభించిన ఇమ్యూనిటీ మినహా అన్ని సదుపాయాలు ఉంటాయని వివరించాడు. ఇలా హౌస్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన శివాజికి బిగ్ బాస్ కాఫీని, యావర్ డిప్యూటీ పవర్‌ను ఇచ్చారు. శివాజీ పట్ల బిగ్ బాస్ చూపిస్తున్న ప్రేమను చూసిన కొందరు తప్పుబడుతున్నారు. అతడికి కాఫీ అంటే ఇష్టం అని లగ్జరీ బడ్జెట్‌లో కాకుండా స్పెషల్‌గా పంపించడం ఏంట ని ప్రశ్నిస్తున్నారు. ఇదిలాగే ఉంటే శివాజీనే విన్నర్‌గా ప్రకటిసారేమో అం టూ సోషల్ మీడి యాలో పోస్ట్‌లు పెడుతున్నారు. ఏదేమైనా శివాజీ బయటకు వెళ్లడం, రావడం మాత్రం హైప్ క్రియేట్ చేసింది. అతని ని కాఫీ ఇస్తూ, లగ్జరీగా చూసు కోవడాన్ని కొందరు సహించలేక పోతున్నారు. ఇదంతా జరిగి రెండు రోజులు అవుతున్నా నెటిజన్లు మాత్రం శివాజీ టాపిక్‌ను వదలడం లేదు.




# సుకుమార్, అల్లుఅర్జున్ సీక్వెల్‌లో ఒకటే కాదు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈరోజు 'పుష్ప'లో పుష్పరాజ్ పాత్ర చేసినందుకు గాను రాష్ట్రపతి నుండి ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకోనున్నారు. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. 'పుష్ప' సినిమాకి సీక్వెల్ గా 'పుష్ప 2'కూడా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండో పార్టు వచ్చే సంవత్సరం ఆగస్ట్ 15న విడుదల అవుతుందని ముందుగానే ప్రకటించారు. ఇదిలా ఉండగా, దర్శకుడు సుకుమార్, కథానాయకుడు అల్లు అర్జున్ ఈ సినిమా గురించి ఒక సెన్సేషనల్ నిర్ణయం తీసుకున్నట్టుగా ఒక వార్త వినపడుతుంది. అదేంటి అంటే ఈ సినిమా రెండు పార్టులతోటే కాదు, 'పుష్ప 3' మూడో పార్టు కూడా ఉంటుంది అని. ఈ కథని చెప్పాలంటే రెండు పార్టులు సరిపోవు, అందుకని మూడో పార్టు కూడా తీయబోతున్నాం అని రెండో పార్టు చివర్లో చెప్తారు అని తెలిసింది. అయితే ఈ మూడో పార్టు మాత్రం వెంటనే ఉండదు అని అంటున్నారు. ఎందుకంటే 'పుష్ప 2' తరువాత అల్లు అర్జున్ వేరే సినిమాలు ఒకటి రెండు చేసి, ఆ తరువాత మూడో పార్టుకు రావచ్చు అని తెలిసింది. సుకుమార్ కూడా వేరే వాళ్ళతో ఒక సినిమా చేసాక మళ్ళీ తరువాత 'పుష్ప 3' కోసం వస్తారు అని తెలిసింది. ఈ కథలో చాలా లోతు ఉందని, అందుకని ఎన్ని పార్టులైన తీయొచ్చు అని, ఇప్పుడు చాలా సినిమాలు మూడు పార్టులుగా కూడా తీస్తున్నారు, అందుకని 'పుష్ప 3' కూడా ముందు ముందు ఉంటుందని వార్తలు వస్తున్నాయి.


# 27 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో చంద్రముఖి-2



హిట్టయిన సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతుందంటే జనాల్లో అంచనాలుండటం సహజమే. అందులోనూ ఎవర్‌గ్రీన్ లాంటి చంద్రముఖి సినిమాకు సీక్వెల్ అంటే అంచనాలు ఆకాశాన్నంటుతాయి. పైగా సినిమాల్లో దెయ్యాలకు శరీరాన్ని అప్పుగా ఇచ్చే రాఘవ లారెన్స్ హీరోగా చేయడంతో అటు తెలుగు ఆడియెన్స్‌లోనూ ఈ సీక్వెల్‌పై తిరుగులేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్‌లు సో సోగా అనిపించినా.. కథ పరంగా ఏదైనా కొత్తదనం ఉంటుందేమో అన్న ఎక్స్‌పెక్టేషన్స్‌తో థియేటర్‌లకు వెళ్లిన ప్రేక్షకులను దర్శకుడు పి.వాసు తీవ్రంగా నిరాశపరిచాడు. కథ, కథనం, టేకింగ్ ఏది కూడా కొత్తగా లేకపోవడం.. పై పెచ్చు గ్రాఫిక్స్ దరిద్రంగా ఉండటంతో జనాలు చంద్రముఖి-2 సినిమాను తిప్పి కొట్టారు. అసలు లారెన్స్ ఈ కథను ఎలా ఒప్పుకున్నాడో అతనికే తెలియాలంటూ ఆయన ఫ్యాన్స్ తీవ్రంగా నిరాశపడ్డారు. అయితే పోటీగా ఎలాంటి సినిమాలు లేకపోవడంతో కొంత వరకు ప్రొడ్యూసర్‌లకు ఈ సినిమా నష్టాలు మిగిల్చింది. ఇక తాజాగా ఈ సినిమా ఓటీటీ డేట్‌ను ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తుంది. అక్టోబర్ 27 నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తుంది. దీనిపై త్వరలోనే అధికారికంగా ప్రకటన వచ్చే చాన్స్ ఉంది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ సినిమా హక్కులను రిలీజ్‌కు ముందే కొనుక్కోవడంతో నిర్మాతలకు కాస్త కలిసొచ్చింది. చంద్రముఖి సినిమాకున్న క్రేజ్‌తో సీక్వెల్ కోసం నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ ధరకు డిజిటల్ హక్కులను దక్కించుకుంది. కంగనా రనౌత్ కీలకపాత్ర పోషించిన ఈ సినిమాకు ఆస్కార్ గ్రహిత ఎమ్.ఎమ్ కీరవాణి స్వరాలు కూర్చాడు. డబ్బులను మంచి నీళ్లలా ఖర్చు పెట్టే లైకా సంస్థ ఈ సినిమాను నిర్మించింది.

# రికీ పాంటింగ్ జోస్యం!..

## వన్డే ప్రపంచకప్ విజేతగా భారత్ నిలుస్తుంది



భారత గడ్డపై జరుగుతున్న ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2023 విజేతగా టీమిండియా నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ జోస్యం చెప్పాడు. మెగా టోర్నీ స్వదేశంలో జరుగుతుండటం భారత్‌కు కలిసొస్తోందని, బలమైన జట్టుతో బరిలోకి దిగడం కూడా సానుకూలాంశంగా పేర్కొన్నాడు. భారత్‌ను ఓడించడమంటే ఇతర జట్లకు చాలా కష్టమని పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ప్రపంచకప్ 2023లో రోహిత్ సేన హ్యాట్రిక్ విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఆసీస్, అఫ్గాన్, పాక్‌లపై భారత్ సునాయాస విజయాలు అందుకుంది. రికీ పాంటింగ్ తాజాగా ఐసీసీ ఈవెంట్‌లో మాట్లాడుతూ%ూ% 'భారత్‌ను ఓడించడం చాలా కష్టం అని ప్రపంచకప్ ప్రారంభానికి ముందు నుంచే చెబుతున్నా. భారత్ ప్రతిభావంతులైన జట్టును కలిగి ఉంది. ఫాస్ట్, స్పిన్ బౌలింగ్.. టాప్ ఆర్డర్, మిడిలార్డర్ అన్నీ బలంగా ఉన్నాయి. అందుకే టీమిండియాను ఎదుర్కోవడం ఏ జట్టుకైనా కష్టమే. అయితే టోర్నీ ముగింపు నాటికి ఉండే తీవ్ర ఒత్తిడిని తట్టుకుని ఇదే ఊపును ఎలా కొనసాగిస్తుందో చూడాలి. ఒత్తిడిని అధిగమించడమే ఇక్కడ కీలకం' అని అన్నాడు. 'రోహిత్ శర్మ ఆడుతున్న తీరును చూస్తే.. జట్టుకు అతడు ఎంత బలంగా మారాడో ఇట్టే అర్థమైపోతుంది. బ్యాటింగ్‌లో రాణిస్తూనే.. జట్టును కూడా ముందుండి నడిపిస్తున్నాడు. అది అద్భుతం అనే చెప్పాలి. అయితే టోర్నీ సాగే కొద్దీ ఒత్తిడి వారిపై ఉండదని కాదు. ఒత్తిడిని ముందుగా రోహిత్ తీసుకుని.. మిగతా వారూ దాన్ని ఎదుర్కొనేలా సిద్ధంగా ఉంచుతాడు. రోహిత్ అద్భుత నాయకత్వంతో విరాట్ కోహ్లీ వంటి వారికి మరింత స్వేచ్ఛ లభిస్తోంది. వారు తమ బ్యాటింగ్‌పైనే దృష్టిపెట్టేందుకు అవకాశం లభించింది. రోహిత్ సారథ్యంలో భారత్ విజేతగా నిలిచేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి' అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు.

# పాక్ నుంచి కనీస పోటీ కూడా లేదు

## టీమిండియా మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్




భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఫలితంపై టీమిండియా మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాక్ నుంచి కనీస పోటీ కూడా లేదని, ఇలాంటి ఆటతీరు ఉపఖండ క్రికెట్‌కు చేటు చేస్తుందన్నారు. హై ఓల్టేజ్ మ్యాచ్‌లో భారత బౌలర్లు కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా క్రమశిక్షణతో బౌలింగ్ చేశారని గంభీర్ ప్రసంశించారు. అక్టోబర్ 14న నరేంద్ర మోడీ స్టేడియంలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మ్యాచ్ హోరాహోరీగా సాగుతుందనుకుంటే.. ఏక పక్షంగా ముగిసింది. గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ%ూ% 'భారత్ మరోసారి అద్భుతం చేసింది. చితక్కొట్టారనే పదం చాలా తక్కువగా వాడుతుంటాం. భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లో అయితే ఈ పదం ఎక్కువగా వినపడదు. ఎందుకంటే ఇరు జట్లూ హోరాహోరీగా మ్యాచ్ ఆడుతాయి. విజయం కోసం చివరి బంతి వరకూ పోరాడతాయి. కానీ గత మ్యాచ్‌లో చితక్కొట్టారనే పదం వాడాల్సి వచ్చింది. ఇటీవల ఒకటి రెండు సందర్భాల్లో మినహా పాక్‌పై భారత్‌దే పూర్తి ఆధిపత్యం. అయితే ఇది ఉపఖండ క్రికెట్‌కు సరైంది కాదు' అని అన్నారు. 'ఇండో-పాక్‌ల మధ్య సిరీస్‌లు ఉంటేనే తీవ్ర పోటీ ఉంటుందని మేం చెబుతుంటాం. కానీ ఈ ఆటతీరు చూశాక ద్వైపాక్షిక సిరీస్‌ల్లోనూ పోటాపోటీగా ఉంటుందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. కీలక మ్యాచ్‌లో భారత బౌలర్లు కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా బాగా బౌలింగ్ చేశారు. పాక్ జట్టులో షహీన్ అఫ్రిది బృందానికి భారత్ బౌలింగ్‌కు ఉన్న ప్రధాన తేడా ఇక్కడే తెలిసింది. ఎలాంటి కెప్టెన్‌కు అయినా కుల్దీప్, బుమ్రా వంటి బౌలర్లు అందుబాటులో ఉంటే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇటీవల బుమ్రా-షహీన్ మధ్య పోలిక పెడుతున్నారు. మ్యాచ్‌లో బుమ్రా మధ్యాహ్నం 2 గంటల సమయంలో మంచి ఎండ ఉండగా బౌలింగ్ వేసి బ్యాటర్లను కట్టడి చేశాడు' అని గౌతీ చెప్పారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com